**బీఆర్ఎస్ నేతలు సర్వేలో పాల్గొనాలని సూచన**

రాజకీయ విమర్శల కోసమే బీజేపీ నేతలు బీసీలు, ముస్లింలపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ముస్లిం కమ్యూనిటీలోని పేదలు బీసీలోనే కొనసాగుతున్నారని ఆయన స్పష్టం చేశారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. బలహీన వర్గాలపై బీజేపీకి నిజంగా ప్రేమ ఉంటే అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

**తరచూ తలనొప్పి వస్తోందా...**

ఇటీవలి కాలంలో తరచూ తలనొప్పితో బాధపడేవారి సంఖ్య పెరిగిపోయింది. రణగొణ ధ్వనులు ఓవైపు, తీవ్ర ఒత్తిడి, మానసిక ఆందోళన వంటివి మరోవైపు తలనొప్పికి కారణమయ్యే అవకాశాలు ఉన్నాయి. కానీ మన శరీరంలో ఏర్పడే కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు కూడా తలనొప్పి రూపంలో బయటపడతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

సూర్యాపేట | శుక్రవారం | 14-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 01 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే

# ఎన్డీయేకు 300 పైచిలుకు సీట్లు..

- బీజేపీ సొంతంగా 281 సీట్లు, కాంగ్రెస్ కు 78 సీట్లే
- ఇతరులకు 184 వస్తాయని అంచనా
- జనవరి 2 నుంచి ఫిబ్రవరి 10 వరకు సర్వే
- లక్ష మందికి పైగా ప్రశ్నించి అభిప్రాయ సేకరణ
- మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే వెల్లడి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి13,(నిజం చెపుతాం) దేశంలో నరేంద్ర మోదీ హవా మళ్లీ పెరుగుతోందని తాజా సర్వే ఒకటి వెల్లడించింది. ఇప్పటికిప్పుడు లోక్ సభకు ఎన్నికలు జరిగితే బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి 343 పైచిలుకు సీట్లు గెలుచుకుంటుందని అంచనా వేసింది. ఇందులో బీజేపీ సొంతంగా 281 స్థానాలు గెలుచుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ కేవలం 78 సీట్లకే పరిమితమవుతుందని చెప్పింది. ఈమేరకు మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే ఈ వివరాలను వెల్లడించింది. ఈ ఏడాది జనవరి 2 నుంచి ఫిబ్రవరి 9 వరకు దేశవ్యాప్తంగా 1,25,123 మందిని ప్రశ్నించి, వారి అభిప్రాయాలను సేకరించినట్లు తెలిపింది. 2024 లోక్ సభ ఎన్నికల్లో 400 కే పార్ అంటూ మోదీ పిలుపునివ్వగా 292 స్థానాల్లో మాత్రమే ఎన్డీయే గెలిచింది. అయితే, ఎన్నికలు పూర్తయిన ఆరు నెలల తర్వాత ప్రస్తుతం బీజేపీ గణనీయంగా పుంజుకుందని, ఎన్డీయే కూటమికి ప్రజాధరణ పెరిగిందని మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే వెల్లడించింది. మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడం బీజేపీ క్యాడర్ లో జోష్ పెంచిందని తెలిపింది. ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీయే కూటమి 343 సీట్లలో విజయ ఢంకా మోగిస్తుందని చెప్పింది. 232 సీట్లు గెలుచుకున్న ఇండియా కూటమి ప్రస్తుతం 188 సీట్లను దక్కించుకుంటుందని పేర్కొంది. దేశవ్యాప్తంగా బీజేపీ హవా పెరుగుతుండగాకాంగ్రెస్ ప్రాభవం పడిపోతోందని, ఓట్ షేర్ ఏకంగా 20 శాతం పడిపోతుందని తెలిపింది.

## అమెరికాలో ప్రధాని మోదీకి ప్రవాస

# భారతీయుల ఘన స్వాగతం

- రెండు రోజుల పర్యటన కోసం అమెరికా వెళ్లిన ప్రధాని మోదీ
- వాషింగ్టన్ డీసీ చేరుకున్న ప్రధానికి యూఎస్ అధికారులు, ఎన్నారైల గ్రాండ్ వెల్‌కమ్
- తనకు ఘన స్వాగతం పలికిన ప్రవాస భారతీయులకు మోదీ కృతజ్ఞతలు



ఫిబ్రవరి13,నిజం చెపుతాం ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన కోసం అమెరికా చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు యూఎస్ మిలిటరీతో పాటు ప్రభుత్వ అధికారులు ఘన స్వాగతం పలికారు. వాషింగ్టన్ డీసీ చేరుకున్న ప్రధాని కోసం ప్రవాస భారతీయులు గడ్డకట్టే చలిలో కూడా వెల్‌కమ్ టు అమెరికా అంటూ ప్ల కార్డులు చేతబట్టి ఘనంగా ఆహ్వానించారు. బ్లెయిర్ హౌస్ చేరుకున్న మోదీ.. భారతీయులను కలిసి, వారితో కరచాలనం చేస్తూ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రత్యేకంగా పోస్టు పెట్టారు. "కొద్దిసేపటి క్రితం వాషింగ్టన్ డీసీలో అడుగుపెట్టాను. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మీటింగ్ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను. ఇండియా-యూఎస్ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించడం మా లక్ష్యం. ఇరు దేశాల ప్రజల ప్రయోజనం కోసం, మెరుగైన భవిష్యత్తు కోసం అమెరికా, భారత్ ఎప్పుడూ కలిసి పనిచేస్తూనే ఉంటాయి" అని మోదీ ట్వీట్ చేశారు. ఇక ఈ రెండు రోజుల పర్యటనలో భాగంగా మోదీ...

## భవిష్యత్తు అంతాల

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే



- హైదరాబాద్‌తో మైక్రోసాఫ్ట్ సంస్థకు సుదీర్ఘ అనుబంధం ఉందన్న రేవంత్ రెడ్డి
- భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే అన్న ముఖ్యమంత్రి
- మైక్రోసాఫ్ట్ విస్తరణ ద్వారా మరిన్ని ఉద్యోగాలు వస్తాయన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి13,(నిజం చెపుతాం) హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ నూతన క్యాంపస్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరానికి మైక్రోసాఫ్ట్ సంస్థకు మధ్య సుదీర్ఘ అనుబంధం ఉందని అన్నారు.భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూX%)దేనని ఆయన పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ సంస్థ చేస్తున్న కృషిలో భాగంగా 500 పాఠశాలల్లో ఏఐని వినియోగిస్తూ బోధన జరుగుతోందని తెలిపారు. మైక్రోసాఫ్ట్ విస్తరణ ద్వారా తెలంగాణలోని యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్ ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.

## 19న తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్

# విస్తృత స్థాయి సమావేశం

- కేసీఆర్ అధ్యక్షతన ఈ నెల 19న బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం
- త్వరలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుక
- సిల్వర్ జూబ్లీ వేడుక, పార్టీ సభ్యత్వ నమోదు, ప్రభుత్వ వైఫల్యాలపై భేటీలో చర్చించే అవకాశం



హైదరాబాద్,ఫిబ్రవరి13,(నిజం చెపుతాం) భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 19న పార్టీ అధినేత కె. చంద్రశేఖరరావు అధ్యక్షతన జరగనుంది. తెలంగాణ భవన్‌లో జరిగే సమావేశంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణపై ప్రధానంగా చర్చించనున్నారు. ఈ నేపథ్యంలోనే విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. సమావేశ నిర్వహణకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆయన ఆదేశాలు జారీ చేశారు. సిల్వర్ జూబ్లీ వేడుకలతో పాటు, బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం, అనుబంధ విభాగాల ఏర్పాటు వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. అంతేకాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలపై కూడా చర్చించే అవకాశం ఉంది.

# మేమూ పింక్ బుక్ మెయింటెన్ చేస్తాం

- బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తిరిగి చెల్లిస్తామని హెచ్చరిక
- సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెడితేనే ముఖ్యమంత్రి భయపడుతున్నారని విమర్శ
- రేవంత్ రెడ్డి రాజ్యాంగాన్ని కాలరాస్తున్నారని మండిపాటు



హైదరాబాద్,ఫిబ్రవరి13,(నిజం చెపుతాం) తమ పార్టీ నాయకులను అధికార కాంగ్రెస్ పార్టీ వేధిస్తోందని, తాము కూడా పింక్ బుక్ మెయింటెన్ చేస్తామని, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తప్పకుండా తిరిగి చెల్లిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ట్విట్టర్‌లో ఎవరైనా కామెంట్ పెట్టినా, ఫేస్‌బుక్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్ట్ పెట్టినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఆమె విమర్శించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కామెంట్ చేస్తే చాలు పోలీసులు ఇంటికి వచ్చి అరెస్ట్ చేస్తున్నారని ఆరోపించారు.

# నూతన ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్రం

- దశాబ్దాల నాటి చట్టం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకు వస్తున్న కేంద్రం
- విపక్షాల నిరసనల మధ్య బిల్లును ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్
- సభ నుండి వాకౌట్ చేసిన విపక్షాలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి13,(నిజం చెపుతాం) కేంద్ర ప్రభుత్వం నూతన ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ విపక్షాలు లోక్‌సభ నుండి వాకౌట్ చేశాయి. ప్రస్తుతం అమలులో ఉన్న దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురానుంది. ఇందులో భాగంగా ఆదాయపు పన్ను నూతన బిల్లు-2025నుపార్లమెంటు ముందుకు తీసుకువచ్చింది.విపక్షాల నిరసనల మధ్య నిర్మలా సీతారామన్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. దీంతో విపక్షాలు సభ నుండి వాకౌట్ చేశాయి. ఆ తర్వాత కాసేపటికి లోక్‌సభ మార్చి 10కి వాయిదా పడింది. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, ఇప్పటివరకు ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో ఇది సంక్లిష్టంగా మారింది.

# రీసర్వే చేయడం లేదు, వారి కోసం పొడిగింపు

- కుల గణనలో చాలామంది పాల్గొనలేదన్న మంత్రి
- ఈ క్రమంలో 28 వరకు పొడిగించినట్లు స్పష్టీకరణ
- బీఆర్ఎస్ నేతలు సర్వేలో పాల్గొనాలని సూచన

హైదరాబాద్,ఫిబ్రవరి13,(నిజం చెపుతాం) తెలంగాణలో ఈ నెల 16 నుండి 28 వరకు జరిగే కుల గణన రీసర్వే కాదని, సర్వేలో పాల్గొనని వారి కోసం దీనిని నిర్వహిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇదివరకటి నిర్వహించిన కుల గణన సర్వేలో చాలామంది పాల్గొనలేదని, తమ సమాచారం ఇవ్వలేదని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో గడువును ఫిబ్రవరి 28 వరకు పొడిగించినట్లు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే దేశంలోని అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన అన్నారు. సర్వేలో పాల్గొనకుండా బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రజాస్వామ్యం మీద చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ అగ్రనేతలు సర్వేలో పాల్గొనాలని ఆయన సూచించారు.

# రంగారెడ్డి జిల్లా కోర్టులో జడ్జిపై చెప్పు విసిరిన ముద్దాయి

- పోక్సో కేసులో ఒక వ్యక్తికి జీవితఖైదు
- తనను దోషిగా ప్రకటించడాన్ని జీర్ణించుకోలేక చెప్పు విసిరిన వైనం
- నేరస్తుడిని చితకబాదిన న్యాయవాదులు

హైదరాబాద్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టులో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. జీవిత ఖైదు పడిన ఓ నేరస్తుడు కోపం తట్టుకోలేక జడ్జి పట్ల దురుసుగా ప్రవర్తించాడు. పోక్సో కోర్టు న్యాయమూర్తిపై చెప్పు విసిరాడు. పోక్సో కేసులో తనను జడ్జి దోషిగా ప్రకటించడంతో జీర్ణించుకోలేకపోయాడు. జడ్జిపై చెప్పు విసిరాడు. జరిగిన ఘటనతో అక్కడున్న వారంతా షాక్ కు గురయ్యారు. కోర్టులో ఉన్న న్యాయవాదులు నేరస్తుడిని పట్టుకుని చితకబాదారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.



# నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేసి మోది ప్రజా పక్షాన బాధ్యత వహించాలన్నా చెక్క వెంకటేష్




ఆలేరు ఫిబ్రవరి 13 (నిజం చెపుతాం) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆలేరు మండల కౌన్సిల్ సమావేశం ఈరోజు పార్టీ కార్యాలయంలో జరిగింది సమావేశం అధ్యక్షురాలు మార్త్టూరు జానమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఆలేరు మండలంలో అన్ని గ్రామ శాఖలలో స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిపిఐ పార్టీ అన్ని స్థానాలకు పోటీ చేయడం జరుగుతుందనీ,అదేవిధంగా ఆలేరు మండల పరిధిలో ప్రభుత్వ భూములు ఎక్కడ ఉన్నా అర్హులైన పేదలకు ఇంటి స్థలాల కోసం,సాగు కోసం,భూముల కోసం సిపిఐ పార్టీ ఉద్యమాలు నడుపుతుందని,కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ రైతులపై తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోట్ల నల్ల చట్టాలను అనేక సంవత్సరాల నుండి రైతు సంఘాలు ఉద్యమాలు నడుపుతుంటే మోడీ చట్టాలను వెనుకకు తీసుకోకపోవడం పార్లమెంటులో బలం ఉందని విర్రవీగుతున్నాడని,చట్టాలను రద్దు చేసి ప్రజల పక్షాన ప్రధానమంత్రి మోడీ బాధ్యత వహించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అనేక అంశాలు 14 నెలలు దాటుతున్న ఏ ఒకటి పూర్తిస్థాయిలో అమలు కాలేదని ప్రజలు గగ్గోలు పెడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య,గ్రామ శాఖ కార్యదర్శులు సిపిఐ తెడ్డు ఆంజనేయులు,రవి,రాజు,పోతు ప్రవీణ్,గిరబోయిన స్వామి,బొడ్డు ఆంజనేయులు,సరళ చింతల నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పులి సర్వోత్తమ్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించండి

## -బోళ్ల సుదర్శన్,బిజెపి మండల అధ్యక్షులు



వలిగొండ ఫిబ్రవరి 13 (నిజం చెపుతాం)బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని బిజెపి మండల అధ్యక్షుడు బోల్ల సుదర్శన్ పిలుపునిచ్చారు. ఈనెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపర్చిన అభ్యర్థి అయిన పులి సర్వోత్తమ్ రెడ్డి కి ఉపాధ్యాయులందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పని విభజన కార్యక్రమంలో పాల్గొని ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ మధ్యకాలంలో కేంద్ర బడ్జెట్లో ముఖ్యంగా ఉపాధ్యాయ మిత్రులకు వారు చెల్లించే ఇన్కమ్ టాక్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం 12 లక్షల వరకు ట్యాక్స్ చెల్లించకుండా వెసులుబాటు ఇవ్వడం చాలా మంచి పరిణామం అని, ఈ వెసులుబాటు ముఖ్యంగా ఉపాధ్యాయులకు చాలా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఇంకా ఉపాధ్యాయులకు అనేక సమస్యలు ఈ రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చలేదు కావున రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి తమ సమస్యలు పరిష్కారం చేయించుకోవాల్సిందిగా ఉపాధ్యాయ మిత్రులకు అందరికీ నమస్కరించి తెలియజేస్తున్నామని ఆయన అన్నారు.

# పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదం



## -నూతన స్తంభం ఏర్పాటుచేసి 6 నెలలు గడుస్తుంది
## -అనేకమార్లు మొరపెట్టుకున్న రైతులు
## -పట్టించుకోని విద్యుత్ అధికారులు

వలిగొండ ఫిబ్రవరి 13 (నిజం చెపుతాం)మండల పరిధిలోని వెల్వర్తి గ్రామ సబ్ స్టేషన్ కు అరూరు గ్రామం నుండి వచ్చే 33కెవి విద్యుత్ లైన్ రోడ్డు పక్కనే కల్వర్టు వద్ద కరెంటు స్తంభం రోడ్డుపైకి వాలి ఉండడంతో పెను ప్రమాదం పొంచి ఉందని గ్రామమస్తులు, రైతులు, ప్రయాణికులు భయాందోళనలకు గురవుతున్నారు. నూతన స్తంభాన్ని ఏర్పాటు చేసి ఆరు నెలలు గడుస్తున్నా అధికారులు ఆదమరచి చోద్యం చూస్తున్నారు. గ్రామ ప్రజలు మండల విద్యుత్ అధికారికి, గ్రామ అధికారికి పలుమార్లు మొరపెట్టుకున్నా సమస్యను పరిష్కరించడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏ క్షణాన విద్యుత్ స్తంభం కూలిపోయి ఎలాంటి నష్టం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదం జరగకుండా వెంటనే సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# మహిళా న్యాయమూర్తి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## - లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి స్వామి కురుమలి



చౌటుప్పల్,ఫిబ్రవరి 13(నిజంచెపుతాం): ఎల్బీనగర్ కోర్టులో విధి నిర్వహణలో భాగంగా ఒక కేసులో ముద్దాయికి శిక్ష విధించితే,జీవిత ఖైదు పడినటువంటి ముద్దాయి రెండవ కేసులో ట్రాయల్ కి వచ్చిన సమయంలో కోర్టు హాల్లోనే మహిళ న్యాయమూర్తిని చెప్పు కొట్టాలి అన్న ఉద్దేశంతో చెప్పు విసరడం చాలా దుర్మార్గమైన చర్య అని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి,హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ తెలియజేశారు.చెప్పు విసరడం అనేది చాలా దుర్మార్గమైన చర్య అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఇది న్యాయ వ్యవస్థ లోనే చీకటి రోజుగా చెప్పుకోవచ్చు.ఈ చర్య జరుగుతున్న ప్రేక్షక పాత్ర పోషించిన పోలీసుల పైన కూడా కఠినమైనటువంటి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ చర్యకు పాల్పడిన ముద్దాయిని వెంటనే ఉరిశిక్ష విధించి,అమలు చేయాలి.అప్పుడు మాత్రమే న్యాయవ్యవస్థ మీద ప్రజలకు నమ్మకం ఉంటుందని అదేవిధంగా న్యాయవ్యవస్థ, న్యాయవాదుల, న్యాయమూర్తుల మీద సమాజంలో గౌరవము మర్యాదలుంటాయి. లేకపోతే ఇలాంటి దాడులు పునాల్రుతమవుతాయి.అందుకోసమే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ ఏర్పాటు చేయాలని లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ నుంచి డిమాండ్ చేస్తున్నామన్నారు.

# భువనగిరి మండల జే.ఏ.సీ.చైర్మన్ గా బుచ్చాల మైసయ్య

## - నియామక పత్రాన్ని అందజేసిన...
## - తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 13(నిజం చెపుతాం)ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ భువనగిరి మండల కమిటీ జేఏసీ చైర్మన్ గా హన్మపురం గ్రామానికి చెందిన బుచ్చాల మైసయ్యను గురువారం జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని జిల్లా కమిటీలుఏర్పాటు చేసి ఐఏఎస్, ఐపీఎస్ సెంట్రల్ సర్వీసెస్, ప్రభుత్వరంగ సంస్థల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయుటకై కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవడానికి గ్రామ స్థాయిలో నిర్మాణం చేపట్టాలని జేఏసీ రాష్ట్ర కమిటీ నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మరియు బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్చేస్తు ఇట్టి కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవడానికి భువనగిరి మండలంలో అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలు నిర్మాణం చేయుటకు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం హన్మపురం గ్రామానికి చెందిన బుచ్చాల మైసయ్య భువనగిరి మండల చైర్మన్(జేఏసీ)గా బాధ్యతలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీలు నియమించి బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య కోరారు. మండల చైర్మన్ బుచ్చాల మైసయ్య మాట్లాడుతూ...నా నియామకానికి సహకరించిన జిల్లా రాష్ట్ర నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ చైర్మన్ డప్పు వీరస్వామి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు ధర్మారెడ్డి,సిరికొండ శివకుమార్,చిందం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ ఇప్పించండి మహాప్రభూ ... అనే వార్త కథనానికి స్పందించి

## - ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
## - జై చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చిమిరియాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి 25000 ఆర్థిక సహాయం



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి13,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం పెన్షన్ ఇప్పించండి మహాప్రభు అనే వార్త కథనానికి స్పందించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.ఆయన సూచన మేరకు జై చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చైర్మన్ దోనూరు జైపాల్ రెడ్డి(చిమిర్యాల మాజీ సర్పంచ్),కొలను యాదిరెడ్డి కుటుంబానికి 25000/-ఇరవై అయిదు వేల రూపాయలు ప్రమాదంలో కాలు కోల్పోయిన సాయిగొని బాయి,పుట్టపాక గ్రామానికి చెందిన కొలను యాదిరెడ్డి కి ఆర్థిక సహాయంగా అందజేశారు.అలాగే పెన్షన్ నీ కూడా త్వరలో వచ్చేటట్టు చేస్తానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రామస్వామి,శివానంద రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకుడు మన్నే నరసింహారెడ్డి,ఏనుగు జంగారెడ్డి,సయ్యద్ బాషా,తదితరులు,పాల్గొన్నారు.

# జై కేసారం గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం

## - గ్రామ శాఖ కన్వీనర్ గా సమ్మిరెడ్డి జనార్ధన్ రెడ్డి
## - కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి గుత్త బాల్ రెడ్డి చేరిక



చౌటుప్పల్,ఫిబ్రవరి 13(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల పరిధిలోనిజైకేసారం గ్రామంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.అదేవిధంగా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఉద్దేశ అనుసారం పార్టీ గ్రామ శాఖ కన్వీనర్ గా సమిరెడ్డి జనార్దన్ రెడ్డి ని నియమించారు.కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షస పాలనతో విసిగిపోయి కాంగ్రెస్ పార్టీ నుంచి గుత్త బాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ చెరి గులాబీ కండువా కప్పుకున్నారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ, మెట్టు మహేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిఆల్మస్ పేట కృష్ణ,సీనియర్ నాయకులు కోర్పూరి లింగయ్య,సింగిల్ విండోడైరెక్టర్ దొడ్డి శ్రీశైలం,బోదాసు వెంకటయ్య,నీల శేఖర్, గంగదేవి రమేష్, లింగస్వామి,శంకర్, యువజన విభాగం అధ్యక్షులు కట్ట రంగనాథ్,కోర్పూరి గణేష్,దొడ్డి గణేష్,సందీప్,ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ జెడ్పీటీసీ పోలింగ్ స్టేషన్ల గూర్చి రాజకీయ పార్టీలతో భేటీ



ఆలేరు ఫిబ్రవరి 13 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో యంపిటిసి మరియు జడ్.పి.టి.సి ఎన్నికల ముసాయిదా పోలింగ్ స్టేషన్ లపై మండల రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి వారికి పోలింగ్ స్టేషన్ వివరాలు తెలియపరచి వారి నుండి సలహాలు సూచనలు తీసుకోవడమైనదనీ ఎంపీడీవో ఎం.సత్య ఆంజనేయ ప్రసాద్ తెలిపారు.మండలంలో మొత్తంగా 39 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ చౌటుప్పల్ మండల శాఖ అధ్యక్షులు

## - గిర్కటి నిరంజన్ గౌడ్

చౌటుప్పల్,ఫిబ్రవరి 13(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం గ్రామానికి చెందిన పల్సం గణేష్ గౌడ్ ఇటీవల మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి,వారికి కొంత నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బిఆర్టియు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అల్మాస్పేట కృష్ణయ్య,మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజ్,మెట్టు మహేశ్వర్ రెడ్డి,చెన్నగోని రామస్వామి నరసింహ,రమేష్, వెంకటేష్ మరియు గ్రామ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 14న తెలంగాణ బంద్

## - మునుగోడులో బంద్ లో మాలలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి
## - మాలలు ఇకనైన మేల్కోణాలి

మునుగోడు ఫిబ్రవరి 13 (నిజం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 14 న శుక్రవారం రోజు మాల మహానాడు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో తెలంగాణ బంద్ కు పిలుపునివ్వడం జరిగింది.. ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థలు మరియు వాణిజ్య వ్యాపార సంస్థలు పెట్రోల్ పంపు యజమానులు,బ్యాంకులు ఆర్టీసీ యజమాన్యం మాలలు చేసే బంద్ కు సహకరించాలని కోరుతున్నాం.మునుగోడు మండల వ్యాప్తంగా వున్న మాల కులస్తులు,బందువులు,అంబేద్కర్ యువజన సంఘాలు,వివిధ సంఘాల నాయకులు,మేధావులు,యువత ,రాజకీయాలకు అతీతంగా తమ జెండాలు పక్కన బెట్టి ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన సమయం వచ్చింది..మన పిల్లల భవిష్యత్ కోసం ఇకనైన మేల్కొనాలి, పోరాటానికి సిద్ధం కావాలన్నారు.మునుగోడు మండల వ్యాప్తంగా వున్న మాలలు ఫిబ్రవరి 14 న ఉదయం 7 గంటలకు పెద్ద సంఖ్యలో మునుగోడు కు చేరుకోనీ బంద్ ను విజయవంతం చేయాలని కోరుతున్నాం...

# మనసున్న మారాజు మా రాజన్న



## - ఆపరేషన్లు చేయిస్తూ ఆత్మీయ పలకరింపు....
## - నియోజకవర్గం లో ప్రతి ఒక్కరికి కంటిచూపు బాగుండాలని వైద్య శిబిరాలు
## - స్వయంగా అసువత్రి కి వెళ్లి కన్న కొడుకు లాగా బాగోగులు చూసుకుంటున్న రాజ్ గోపాల్ రెడ్డి
## - నిరంతర ప్రక్రియ గా కొనసాగుతున్న వైద్య శిబిరాలు
## - ఇప్పటికే 1371 మందికి వైద్య పరీక్షలు చేసి 324 మందికి కంటి ఆపరేషన్ లు పూర్తి
## - నియోజకవర్గం లో ఏ ఒక్కరూ కంటి సమస్య తో బాధ పడవద్దు
## - సామాజిక సేవలో వున్న సంతృప్తి దేంట్లోను లేదు ఆ సంతృప్తి గొప్ప అనుభూతినిస్తుంది... కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

మునుగోడు ఫిబ్రవరి 13 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి తల్లికి ప్రతి తండ్రికి కన్నకొడుకు లాగా మారి కంటి ఆపరేషన్లు చేయిస్తున్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గంలో కంటిచూపుతో బాధపడుతున్న ఏ ఒక్కరు ఇబ్బంది పడొద్దంటూ ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు.. ఈ వైద్య శిబిరాలు నిరంతర ప్రక్రియ లాగా కొనసాగిస్తున్నారు.. జనవరి 19 న మొదటి విడత వైద్య శిబిరానికి అనూహ్యమైన స్పందన వచ్చింది ఆ రోజు 1058 కి వైద్య పరీక్షలు నిర్వహించగా 216 మందికి ఆపరేషన్లు పూర్తి చేశారు...

# టీ స్టాల్ యజమానిపై కలెక్టర్ ఆగ్రహం

మచిలీపట్నం,ఫిబ్రవరి13,నిజం బ్యూరో.పట్టణంలో పారిశుధ్యాన్ని కాపాడటానికి వ్యాపారస్తులు సహకరించాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కే.బాలాజీ కోరారు.గురువారం పట్టణంలో పారిశుధ్య పనులను కలెక్టర్ వర్యవేక్షించారు.వలు ప్రాంతాలలో తిరుగుతూ పారిశుధ్య పనులను వరిశీలించారు.అందులో భాగంగా స్థానిక మూడు స్థంభాల సెంటర్లో ఒక టీ స్టాల్ వద్ద విచ్చల విడిగా పడివున్న టీ గ్లాసులను చూసి



కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.టీ స్టాల్ యజమానిని పిలిచి పారిశుధ్యం బాగుండాలని ఎన్నిసార్లు చెప్పినా వ్యాపారస్తులకు పట్టదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.పేపర్ టీ కప్పులను ఇలా ఇష్టానుసారం ఎందుకు పడే శారని ప్రశ్నించారు.పట్టణాన్ని పరిశుభ్రం గా ఉంచు కోవాలి పదే, పదే చెపుతున్నా అర్ధం కావటం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.మరో సారి ఇలా జరిగితే చర్యలు తీసుకుంటానని హెచ్చ రించారు.

# ఓం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 13 :- కాకినాడ జిల్లా కాకినాడ పట్టణంలో ఓం ఫౌండేషన్ ఇండియా 7వ వార్షికోత్సవం సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఫౌండేషన్ ద్వారా ఉభయ గోదావరి జిల్లాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కూడా అనేక సేవలందిస్తున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషెంట్లకు అత్యవసర



పరిస్థితుల్లో ఎంతోమందికి ఈ ఫౌండేషన్ ద్వారా రక్తమందిస్తున్నారు. ఇవేకాక ఈ ఫౌండేషన్ ద్వారా వృద్ధులకు నిత్యవసర వస్తువులు మరియు అవేర్నెస్ కార్యక్రమాలతోపాటు, పేద విద్యార్థులకు డిజిటల్ క్లాసెస్ నిర్వహిస్తున్నారు. ఓం ఫౌండేషన్ ఫౌండర్ మందపాటి ఉదయభాస్కర్ మాట్లాడుతూ.... ఓం ఫౌండేషన్ ప్రారంభించి 7 వసంతాలు పూర్తి చేసుకుని 8వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఈరోజు బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేశామన్నారు. నిత్యం 10 నుంచి 20 యూనిట్లు మా ఫౌండేషన్ ద్వారా బ్లడ్ అందిస్తున్నామన్నారు. ఈ జిల్లావ్యాప్తంగానే గాక రాష్ట్రవ్యాప్తంగా కూడా మా సేవలు అందించడానికి మేము, మా టీం సిద్ధంగా ఉన్నామన్నారు.

# పెట్రోల్ బంకులపై చర్యలు చేపట్టండి

ఆదోని ఫిబ్రవరి 13 డివిజన్ పరిధిలో ఉన్న పెట్రోల్ బంక్ ల్లో వినియోగదారులకు తాగునీరు, గాలి మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించడంలో కొన్ని బంకులు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అలాంటి పెట్రోలు బంకులపై కఠినమైన చర్యలు



తీసుకొని కనీస సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని గురువారం మానవ హక్కుల పరిరక్షణ సంస్థ అద్వర్యంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది సబ్ కలెక్టర్ మాట్లాడుతూ వెంటనే సంబంధిత పెట్రోల్ బంకుల యజమానులకు అదేశాలు జారిచేయాలని అధికారులకు ఆదేశించారు ఈ సందర్భంగా సంస్థ అధ్యక్ష కార్యదర్శిలు మాట్లాడుతూ పెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలు గురించి అడిగే హక్కు ప్రతి వినియోగదారుడికి ఉందని అన్నారు తమ హక్కులపై ప్రతి ఒక్కరూ అడిగినప్పుడే ప్రజలకు సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు కార్యక్రమంలో అధ్యక్షులు సురేషకుమార్ జిల్లా కార్యదర్శి శంకర్ సభ్యులు నాగరాజు రమేష్, ఈరన్న శ్రీనివాసులు వలేకర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

# శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఫిబ్రవరి 13 తూర్పుగోదావరిజిల్లా బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామంలో ప్రసన్న ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ట మహెూత్సవం కనులపండగ జరిగింది ఈ కార్యక్రమకి అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం అక్కడ జరిగిన అన్నదాన కార్యక్రమంలోపాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



ఈకార్యక్రమంలో వీరి వెంట బిక్కవోలు మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి(బుజ్జి), మాజీ సొసైటీ ప్రెసిడెంట్ గుండ్రాల విజయ శేఖర్,దుంగల శ్రీను,మునూరు శంకర్, మామిడాల నాగబాబు,పంపన పుల్లయ్య, అనుసూరి రాజు,కాళ్ళ వెంకట్రావు,రాయుడు అప్పారావు,పంపన త్రిమూర్తులు,గుత్తుల శ్రీను,కర్రి నర్సిరెడ్డి,కాళ్ళ గోవిందు,పంపన చందర్ రావు,కాళ్ళ శ్రీను,కేత శ్రీను,వాసంశెట్టి గోవిందు,గుత్తుల గోవిందు,పంపన సత్తిబాబు, పంపన నాగబాబు మరియు వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనతో సమాజాన్ని కాపాడుకోవాలి

## - అన్ని శాఖలు లిబాల్య వివాహాలను అరికట్టడానికి సమన్వయంతో పని చేయాల్లిసబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ఆదోనిఫిబ్రవరి:-13 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్ )బాల్య వివాహాల నిర్మూలనతో సమాజాన్ని కాపాడుకోవాలని, అన్ని శాఖలు బాల్య వివాహాలు అరికట్టడానికి సమన్వయంతో పని చేయాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు..గురువారం ఆదోని సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, తహశీల్దార్లు, మండల విద్యా శాఖాధికారులు, వైద్య ఆరోగ్య శాఖ,పోలీస్ అధికారులతో బాల్య వివాహాల నిర్మూలనపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... బాల్య వివాహాల నిర్మూలన ఒక్క మహిళా శిశు సంక్షేమ శాఖ బాధ్యత కాదని, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎన్జీఓ లు, గ్రామ పెద్దలు అందరూ సమిష్టి గా, సమన్వయంతో పని చేస్తేనే ఇది సాధ్యమవుతుందని తెలిపారు..పెళ్లి పీటల మీద ఆపడం కాదు..అంతవరకు రాకుండా చూడాలన్నారు..చిన్న వయసులో పెళ్లి చేయాలన్న ఆలోచన రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు18సం.లు లోపు బాలికలను ఇబ్బంది పెడితే కేసు నమోదై, అబ్బాయిల జీవితాలు నాశనం అయ్యే అవకాశం ఉంటుందన్నారు... ఆడపిల్లలను తప్పనిసరిగా చదివించాలని, వారికి కావాల్సిన నైపుణ్యాలను నేర్పించాలని, వారిలో మనోధైర్యాన్ని నింపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బాల్య వివాహాల వల్ల పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉండరని, ఈ విషయం పై ప్రజలకు ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ..క్షేత్ర స్థాయిలో పోలీస్ అధికారులు బాల్యవివాహాల నిర్మూలనపై శ్రద్ధ గా పని చేయాలని ఆమె సూచించారు..గ్రామ స్థాయిలో మహిళా ఉద్యోగులు ఎక్కువగా ఉన్నారని, వారి ద్వారా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు ఈ అంశంపై తప్పనిసరిగా మాట్లాడాలని సూచించారు. పేదరికం, వలసలు, మూఢనమ్మకాలు, అభద్రత భావం, తక్కువ అక్షరాస్యత వంటి కారణాలతో బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు.. గ్రామ, మండల స్థాయిలో కమిటీలు నిర్వహించి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా పాఠశాలలో డ్రాప్ అవుట్ అవుతున్న విద్యార్థులు, ఎక్కువగా వలసలు వెళ్లడం, లేదా పెళ్లిళ్లు చేయడం జరుగుతున్నాయని. వాటిని ప్రాథమిక దశలోనే గుర్తించి బాల్య వివాహాల యొక్క నష్టాలను వారికి తెలియజేసి, చదువు యొక్క ప్రాముఖ్యతను అవగాహన కల్పించి వారిని చదువుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఎంఈఓ లకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలనపై సబ్ కలెక్టర్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో శ్రీనివాస కళ్యాణమండపంలో అంగన్వాడి వర్కర్స్ ఏర్పాటుచేసిన వర్క్ షాప్ లో బాలింతలు మరియు గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. 0 నుండి 6 సంవత్సరాల పిల్లలకు పౌష్టికాహారం అందించడంపై జరిగే ప్రాముఖ్యతను తల్లులకు తెలియజేయాలన్నారు. పిల్లల యొక్క ఆరోగ్యం, ఎత్తు, బరువు క్రమం తప్పకుండా పరిశీలించి వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయించాలన్నారు. ముఖ్యంగా గర్భిణీలు రక్తహీనతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ సాధారణ ప్రసవం అయ్యేవిధంగా వారికి ఆరోగ్యకరమైన




పౌష్టిక ఆహారం అందజేస్తూ... వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను ఆశా వర్కర్, ఏఎన్ఎం లతోఅనుసంధానంగా అంగన్వాడీ వర్కర్స్ మానిటరింగ్ చేయాలన్నారు.సమావేశంలో , స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మల, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, డిప్యూటీ డిఎంహెచ్వో సత్యవతి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, ట్రాఫిక్ సిఐ గంట సుబ్బారావు, సిడిపివోలు ఉమామహేశ్వరి, సఫరున్నిషా బేగం, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు

## %-% జిల్లా కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ, ఫిబ్రవరి 13 (నిజం ప్రతినిధి):తూర్పు, పశ్చిమ గోదావరి శాసన మండలి పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలియజేశారు. గురువారం మద్యాహ్నం ఏలూరు కలెక్టరేట్ నుండి తూర్పు, పశ్చిమ గోదావరి శాసన మండలి పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మఖ్య కార్యదర్శి కె.సునీత, నియోజక వర్గ పరిధిలోని 6 జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు. ఆయా జిల్లాలో ఈ ఎన్నిక నిర్వహణకు పోలింగ్ అధికారులు, సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ల నియామకం, వారికి శిక్షణ, ఎంసిసి అమలు పర్యవేక్షణ అధికారులు, స్క్వాడ్ల నియామకం, బందోబస్తు ఏర్పాట్లు తదితర అంశాలను ఆమె కలెక్టర్లు, ఎస్పిలను అడిగి తెలుసుకున్నారు. కాకినాడ కలక్టరేట్ కోర్టు హాలు నుండి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా ఎస్పి జి.బిందు మాధవ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లాలో పట్టభద్రుల ఎన్నిక నిర్వహణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వివరిస్తూ జిల్లాలోని 2 రెవెన్యూ డివిజన్లు, 21 మండల పరిధిలో 70,540 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 42,463 మంది పురుషులు, 28,072 మంది మహిళలు, 5 గురు ట్రాన్స్ జెండర్లు ఉన్నరని తెలియజేసారు. వీరి కొరకు 96 పోలింగ్ స్టేషన్లు, 2 ఆగ్జలరీ పోలింగ్ స్టేషన్లు వెరసి 98 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో 67 పోలింగ్ కేంద్రాలు కాకినాడ డివిజన్ లోను, 31 కేంద్రాలు పెద్దాపురం డివిజన్ లోను ఉన్నాయని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు 25 శాతం రిజర్వుతో కలిపి 123 మంది పిఓలు, 123 మంది ఏపిఓలు, 246 మంది ఇతర పోలింగ్ సిబ్బందిని, 123 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని తెలియజేసారు. పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులకు ఈ నెల 14, 20 తేదిలలోను, ఓపిఓలకు ఈ నెల 21న, మైక్రో అబ్జర్వర్లకు 22వ తేదీన కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో శిక్షణ ఏర్పాటు చేసామన్నారు. ఈ నెల 26 కాకినాడ డివిజన్ కు మెక్లారిన్ హెస్కూల్ లోను, పెద్దాపురం డివిజన్ కు పెద్దాపురం ఆర్డిఓ కార్యాలయంలోను ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, 27వ తేదీన కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాలులో రిసెప్షన్ సెంటరు, ఇంటర్మీడియేట్ స్ట్రాంగ్ రూమ్ లను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 98 పోలింగ్ కేంద్రాలను 21 జోన్లు, రూట్లుగా విభజించి 21 మంది రూట్ ఆఫీసర్లను నియమించామన్నారు. ఎన్నిక నిర్వహణకు 20 శాతం రిజర్వుతో కలిపి 216 బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని, 10 శాతం రిజర్వుతో కలిపి 78,100 బ్యాలెట్ పేపర్లు అవసరమని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పర్యవేక్షణకు మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలతో 29 ఎంసిసి టీములు ఏర్పాటు చేసామని, జడ్ పి సిఈఓ ను నోడల్ అధికారిగా నియమించామని చెప్పారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ లోను, డివిజన్ స్థాయిలో ఆర్డిఓ కార్యాలయాలలోను ఎన్నికల కంట్రోలు రూమ్లు, డిఐపిఆర్ఓ నోడల్ అధికారిగా మీడియా సమాచార కేంద్రం ఏర్పాటు చేసామన్నారు.



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు నిర్వహించి యంసిసి పటిష్ట అమలుకు సహకారం కోరామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు, పోలింగ్ టీములకు కనీస సదుపాయాలు ఉండేలా చర్యలు గైకొన్నామని కలెక్టర్ షణ్మోహన్ ఎన్నికల పరిశీలకులకు తెలియజేసారు.జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి.బిందు మాధవ్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ప్రణాళికతో ఏర్పాటు చేస్తున్నామని, జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు లేవని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, శివరాత్రి ఏర్పాట్లు ఒకేసారి చేపట్టవలసి ఉన్నందున సిబ్బంది కొరత లేకుండా ఏపిఎస్పి బలగాల సహకారాన్ని తీసుకునేందుకు అనుమతి కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి మనీష్ పాటిల్ దేవరాజ్, జిల్లా రెవెన్యూ అధికారి, ఏఆర్ఓ జె.వెంకట్రావు, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.జగన్నాధం పాల్గొన్నారు.

# కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో" జాతీయ మహిళా దినోత్సవ" వేడుకలు..

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూర( రామరాజు) ఫిబ్రవరి 13 :-స్థానిక తల్లి పిల్లల ఆసుపత్రి లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యానప్రముఖ స్త్రీల వైద్య ఆరోగ్య నిపుణులు డా సరస్వతి గారిచే మహిళలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 63 మంది మహిళల కు ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణి చేసారు.డా సరస్వతి మాట్లాడుతూ మహిళలు వారి కుటుంబ సభ్యుల సంరక్షణ లో పడి వారి వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించక పోవడం వలన చాలా రకాల ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారని,అందులో ముఖ్యంగా రక్తహీనత అని అన్నారు.మహిళలు తాము తీసుకునే ఆహారం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు.ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ




మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13న, భారతదేశం ప్రఖ్యాత కవియత్రి మరియు రాజకీయ మేధావి అయిన శ్రీమతి సరోజిని నాయుడు జన్మదినోత్సవాన్ని జాతీయ మహిళా దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సంవత్సరం ఆమె 146వ జయంతి అని, శ్రీమతి సరోజని నాయుడు గారి స్ఫూర్తిదాయకమైన కవిత్వం చేత ఆమె భారతదేశపు నైటింగేల్గా ప్రసిద్ధి చెందారని ఫిబ్రవరి 13, 1879న హైదరాబాద్లో జన్మించిన ఆమె భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని బలమైన నాయకత్వ లక్షణాలు మరియు వాగ్దాటికి చిహ్నంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమం లో డా చక్రపాణి, డా శ్రీవల్లి ,డా యేరూష, డా సిరాజ్, జగదీష్ మహిళలు పాల్గొన్నారు.

# జె. వెంకట్రావు అధ్యక్షతన జిల్లా స్థాయి ఆధార్ కమిటీ నిర్వహించారు..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 13 :- జిల్లాలో ఆధార్ ఎన్రోల్మెంట్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో డీఆర్వో జె.వెంకటరావు అధ్యక్షతన జిల్లాస్థాయి ఆధార్ కమిటీ సమావేశం నిర్వహించారు. 0-5 సంవత్సరాల వయసు గల పిల్లల ఆధార్ నమోదు, పిల్లల బయో అప్డేట్ చేయడం, తల్లిదండ్రుల అప్డేట్ చేసిన పిల్లల జనన ధృవీకరణ పత్రాల నమోదు, అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు ఆధార్ సంఖ్య నమోదు, గ్రామ/ వార్డు సచివాలయం, పోస్ట్ ఆఫీస్ ఇతర కార్యాలయలలో జరుగుతున్న ఆధార్ ఎన్రోల్మెంట్ వంటి అంశాలపై డీఆర్వో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-5 సంవత్సరాల వయసు గల పిల్లల 70 వేల మందికి ఆధార్ నమోదు చేయాల్సి ఉందన్నారు. చిన్నారుల ఆధార నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతం చేయాలన్నారు. డీ- యాక్టివేషన్ నివారించడానికి పిల్లల అందరి బయో అప్డేట్ ను సకాలంలో పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులందరికీ ఆధార్ సంఖ్య నమోదు చేయాలని ఇందుకు ఆయా గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. అదేవిధంగా 15 నుంచి 17 సంవత్సరాల వయస్సులో గల వారి మాండేటరీ బయోమెట్రిక్ పెండింగ్



లేకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో మొత్తం 97ఆధార్ కిట్లు గాను 82 ఆధార్ కిట్లు వివిధ మండలాల్లో పనిచేస్తున్నాయని, మిగిలినవి 15 సాంకేతిక లోపం, కారణంగా వినియోగించడం లేదన్నారు. అదేవిధంగా ప్రతి ఆధార్ కేంద్రంలో వివిధ సేవలకు సంబంధించి వసూలు చేసే ధరల వివరాలతో కూడిన పోస్టర్లను కేంద్రాల వద్ద ప్రదర్శించాలని డీఆర్వో అధికారులకు సూచించారు. సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, జిల్లా ఆధార్ మానేజర్ జీ.గిరిధర్, గ్రామ/వార్డు సచివాలయ సమన్వయకర్త జె.శంకర్, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేశ్, డీపీవో వి.రవి కుమార్, పోస్టల్ పీఆర్ఐపీ కె.ప్రసాద్ రావు, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి నగర అధ్యక్షురాలిగా సుంకర శివప్రసన్న మూడవసారి నియామకం..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 13:- వైయస్సార్సీపి కాకినాడ నగర అధ్యక్షురాలిగా మాజీ మేయర్ సుంకర శివప్రసన్న నియమితులయ్యారు. ఈ మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆమోదంతో పార్టీ కేంద్ర కార్యాలయం ఈ నియామకాన్ని ప్రకటించింది. 2022 నుంచి ఆమె వైఎస్ఆర్సిపి నగర అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. మూడవసారి ఆమెను ఈ పదవిలో కొనసాగిస్తూ పార్టీ అధిష్టానం అదేశాలిచ్చింది. పార్టీ నగర అధ్యక్షురాలిగా మూడోసారి తనకు అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కాకినాడ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ... తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్థానని .. కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అండగా పోరాడతానన్నారు. వైఎస్ఆర్సిపి కాకినాడ నగర అధ్యక్షురాలిగా నియమితులైన సుంకర శివ ప్రసన్నను పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

## రాజనాల వెంకయ్య నేత్రాలను ప్రాంతీయ ఆసుపత్రికి డొనేట్ చేయడం జరిగింది



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి 13 నిజం చెప్పుతా%శీ% గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ధూపకుంట గ్రామంలోని రాజనాల వెంకయ్య చనిపోవడం జరిగింది. అతని కుటుంబ సభ్యులు రాజనాల యాదలక్ష్మి బాబు రాజనాల లక్ష్మి వీరస్వామి రాజనాల కోటేశ్వర్ రాజనాల రవితేజ మరియు కుమారులు కోడళ్ళు మనవాళ్ళు మనవరాలు రాజనాల వెంకయ్య మరణం తర్వాత కుటుంబ సభ్యులు ఆస్పత్రి సిబ్బందిని పిలిచి నేత్రాలని డొనేట్ చేయడం జరిగింది. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నేత్రదానం చేయడం మరో జన్మ ఎత్తండి చిరంజీవిగా జీవించండి అని కుటుంబ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాజనాల మాధవరావు మండ ప్రవీణ్ కుమార్ బరుపట్ల శ్రీనివాస్ కుసుమ రమేష్ జన్ను కిష్టయ్య తదితరులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు పాటించాలి



**- డి ఎం హెచ్ వో డా. అప్పయ్య**

హన్మకొండ టౌన్ రిపోర్టర్ ఫిబ్రవరి 13(నిజం న్యూస్ )'గర్భిణీ స్త్రీలలో ప్రమాదకర లక్షణాలను గుర్తించి తగిన ఫాలో అప్ సేవలు అందించాలని తద్వారా మాత శిశువు మరణాలు తగ్గించవచ్చునని హనుమకొండజిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య సూచించారు. జిల్లా కార్యాలయ సమావేశ మందిరం లో అర్మన్ స్వచ్ఛంద సంస్థ మరియు జాతీయ ఆరోగ్య మిషన్ సంయుక్తంగా రోజు 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎం లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి గారు ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడినారు. అర్మాన్ నుండి డాక్టర్ సంతోషిని మరియు డాక్టర్ సౌజన్య ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినారు. గర్భిణీ గా గుర్తించినప్పటి నుండి ప్రసవం అయ్యేవరకు ప్రతీ రోజు ఫాలోఅప్ చేస్తూ.... వారికీ అన్ని రకాల వైద్య పరీక్షలను నిర్వహించాలి అని తెలియ చేసారు. అధిక రక్తపోటు, మధుమేహం, క్షయ వ్యాధి, రక్త హీనత, అధిక బరువు, మెంటల్ హెల్త్, ప్రమాద కరమైన సూచనలు ఉన్నప్పుడు... వారి ఆరోగ్యం, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ఎటువంటి చికిత్స అందించాలి, ఎవరి వద్దకు రిఫర్ చెయ్యాలి అనే అంశాల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సంతోషిని, డాక్టర్ సౌజన్య అర్మాన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివ కుమార్, జిల్లా మేనేజర్ లక్ష్మణ్, ప్రసన్న కుమార్, రాజేశ్వర్ రెడ్డి, ఎన్ హెచ్ ఎం నుండి డి డి ఎం ప్రవీణ్ మరియు ఆరోగ్య కార్య కర్తలు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో ఆదివాసీలపై కేంద్ర బలగాలు సాగిస్తున్న మారణకాండను ఆపాలి

**- ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి**
**- అటవీ సంపదలను పెట్టుబడిదారులకు కట్టబెట్టే ఆలోచన విరమించుకోవాలి.**
**- అడవి పై హక్కు ఆదివాసీలకే కల్పించాలి**
**- కాకినాడ జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో...**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 13:- వామపక్ష, విప్లవ పార్టీలు, దళిత, ఆదివాసి, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాల డిమాండ్ఆపరేషన్ కగార్ కి వ్యతిరేకంగా ఏర్పడిన వామపక్ష, దళిత, ఆదివాసి, హక్కుల సంఘాలు, ప్రజా సంఘాల ఐక్యవేదిక రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు కాకినాడ జిల్లా కాకినాడ కలెక్టరేట్ వద్ద గురువారం ఉదయం ధర్నా జరిగింది. ఈ ధర్నాలో సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలు, ఐఎఫ్టియు, ఏఐకేఎంఎస్ ప్రజా సంఘాలు పాల్గొన్నాయి. ఈ ధర్నాలో సిపిఎం నాయకులు వీరబాబు, ఎంవి రమణ, పద్మ, ఈశ్వరి, రాణి, న్యూడెమోక్రసీ




జిల్లా కార్యదర్శి జె వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ఎం ఏసు, జి ఆదినారాయణమూర్తి, రాగుల రఘువులు, జి దుర్గారావు, బొడ్డు సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.ఈ ధర్నాలో జె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మావోయిస్టుల ఏరివేత పేరుతో కేంద్ర బలగాలు ఆదివాసీలపై యుద్ధం ప్రకటించాయని, ఆదివాసీలపై మారణకాండను సాగిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. అటవీ సంపదలను పెట్టుబడిదారులకు కట్టబెట్టడానికే ఆపరేషన్ కగార్ ను అమలు చేస్తుందని విమర్శించారు. మావోయిస్టుల సమస్య శాంతిభద్రతల సమస్య కాదని, అది సామాజిక, ఆర్థిక, రాజకీయ నేపథ్యం కలదని గుర్తు చేశారు. ఎన్కౌంటర్ల ద్వారా నక్సలైట్ల సమస్యను పరిష్కరించలేరని, పెరుగుతున్న నిరుద్యోగాన్ని, పేదరికాన్ని, అసమానతలను, ప్రజలపై సాగుతున్న దోపిడీ, పీడనలను అంతమొందించకుండా నక్సలైట్ల సమస్య పరిష్కారం కాదని హెచ్చరించారు.మావోయిస్టులు అంతమైనంత మాత్రాన ప్రజల సమస్యలు పోవని, ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి మరో రూపంలో తమ పోరాటాన్ని ఎక్కు పెడతారని హెచ్చరించారు. విదేశీ సైన్యంతో పోరాడాల్సిన కేంద్ర బలగాలు తన దేశ పౌరులైన ఆదివాసీలపైనే అంతిమయుద్ధం చేయడం గర్హనీయం అన్నారు. మోడీ, అమిత్షాల నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం తమ ఫ్యాసిస్ట్ విధానాలతో దేశ ప్రజల పైనే యుద్ధం చేస్తుందని విమర్శించారు. ఆదివాసీలపై యుద్ధం ఆపాలని, కగార్ ఆపరేషన్ నిలిపివేయాలని, అడవి పై ఆదివాసీలకే హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.

## కాకినాడ లో నూతనంగా నిర్మించనున్న క్యాన్సర్ ఆసుపత్రికి స్థలం అన్వేషణ..

**- జిల్లా కలెక్టర్ షణ్ముహన్**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 13:-కాకినాడలో నూతనంగా నిర్మించనున్న క్యాన్సర్ ఆసుపత్రి ఆంకాలజీ విభాగం ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను గురువారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణం పక్కన ఉన్న మున్సిపల్ అతిథి గృహం స్థలాన్ని జిల్లా కలెక్టర్..జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి, ఏపీఎంఎస్ఐడిసి ఇతర ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం కాకినాడ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో (జీపీటీ) నిర్మించిన 500 పడకల నూతన సమీకృత ఆయుర్వేద ఆసుపత్రిని జిల్లా కలెక్టర్



షణ్మోహన్..ఆయుష్ వైద్య అధికారులు, ఏపీఎంఎస్ఐడిసి, జీపీటీ కళాశాల సిబ్బందితో కలిసి పరిశీలించారు. చివరి దశకు చేరుకున్న సమీకృత ఆయుర్వేద ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులు, ఆసుపత్రికి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన స్థలం, క్యాన్సర్ ఆసుపత్రికి అనువైన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మ్యాప్ ల ద్వారా పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ అర్బన్ తహశీల్దార్ జితేంద్ర, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ సీహెచ్ రత్నరాజు, డీఈ ఎన్ఎస్. చక్రవర్తి, ఆయుష్ వైద్య అధికారులు డా. మహమ్మద్ షాజన్ అలీ, కె.శ్రీనివాసు, జీపీటీ ఇన్చార్జి మున్సిపల్ డా. సంజయ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 'అందరివాడు' పేరాబత్తుల రాజశేఖర్ - ఎమ్మెల్యే పంతం నానాజీ

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 13 :-కూటమి తరపున శాసనమండలికి పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ సౌమ్యుడని, నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే మనస్తత్వం ఉన్న వ్యక్తి కాబట్టి ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మొదటి ప్రాధాన్యత ఓటు ఆయనకు వేసి గెలిపించాలని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు.కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేటలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కి మద్దతుగా కూటమి నాయకులు గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి ఎన్నికల పరిశీలకులు, మరియు రాష్ట్ర శెట్టిబలిజ కోర్పొరేషన్ చైర్మన్ శ్రీ కుడిపూడి సత్తిబాబు , వి వై దాసు ,నూరుకుర్తి వెంకటేశ్వర రావు , పెంకే శ్రీనివాస్ బాబా , డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు ,రంభాల వెంకటేశ్వర రావు తదితర కూటమి నాయకులతో కలిసి జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరు గుర్తించాలని, రాష్ట్ర ప్రభుత్వం త్వరలో డి ఎస్ సి నోటిఫికేషన్ విడుదల చేసి 16,437 ఉపాధ్యాయులను నియమించనుందని అన్నారు. కాకినాడ గ్రామీణ నియోజకవర్గ అభివృద్ధికి ఒక ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామంలో కోటి యాభై లక్షల రూపాయలతో మంచినీటి సౌకర్యాన్ని కల్పించనున్నామని,. పిఠాపురం రోడ్డు- పనసపాడు లింకు రోడ్డును అభివృద్ధి చేయనున్నట్లు, ఏపీఎస్పీ జిల్లా పరిషత్ పాఠశాలను కోటి రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు,ఇప్పటికే గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు . ఉపాధి హామీ పథకం నిధులతో రెండు కోట్ల రూపాయలతో త్వరలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధిని గుర్తించి పేరాబత్తుల రాజశేఖర్ ని అత్యధిక



మెజార్టీతో గెలిపించాలని కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ కోరారు... ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, గ్రామ పెద్దలు,వీర మహిళలు,గ్రాడ్యుయేట్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా జర్నలిస్ట్ లకు" కిసాన్ పరివార్ సీఈవో" డాక్టర్, వివేక్ తీపికబురు

**- మహబూబాబాద్ జిల్లాలో ఉన్న జర్నలిస్ట్ లందరికీ ప్రమాదభీమా సౌకర్యం.**
**- ఈ ప్రమాద బీమా సౌకర్యాన్నిదశలవారీగా కల్పిస్తాం.**
**- సమాజం కోసం పని చేస్తున్న జర్నలిస్టులకు మన వంతు సహాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉంది.**
**- జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉండాలని ఆలోచనతో జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు భీమ కల్పించే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది.**
**- ప్రతి విడతలో 50 మంది చొప్పున జర్నలిస్టులందరికీ కవర్ అయ్యేలా ఈ సౌకర్యం కల్పిస్తాం.**
**కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, (నిజం న్యూస్)సమాజం కోసం పనిచేస్తున్న జర్నలిస్ట్ లకు మనవంతు సహాయం చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపైన, పెద్దలపైన, ప్రతి ఒక్కరి పైనా ఉందని కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ అన్నారు. జర్నలిస్ట్ కుటుంబాలకు అండగా ఉండాలనే ఆలోచనతో, లిజిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ లకు, వారి కుటుంబసభ్యులందరికీ ప్రమాదభీమా కల్పించే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. మొదటి విడతలో యాభైమందికి త్వరలోనే ఈ.. సౌకర్యం కల్పిస్తామని, అలా ప్రతిసారీ 50మంది చొప్పున జర్నలిస్ట్ లందరూ కవర్ అయ్యేలా చూస్తామన్నారు. భవిష్యత్తులోనూ జర్నలిస్ట్ లకు ఏ..సహాయం కావాల్సి వచ్చినా నా.. శక్తిమేరకు




ఓ..సోదరుడిలా జర్నలిస్ట్ లకు చేదోడు..వాదోడుగా చేయూతగా ఉంటానని డాక్టర్ వివేక్ స్పష్టం చేసారు. ఈ..సందర్భంగా టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, జర్నలిస్ట్ లకు ఇబ్బంది వచ్చినప్పుడల్లా మా.. అభ్యర్థన మేరకు పెద్దమనుషుతో సహాయం చేస్తున్నారు..

## సేవాలాల్ మహరాజ్ జయంతి అధికారిక సెలవు దినంగా ప్రకటించాలి

**- లంబాడీల ఐక్యవేదిక.**

మహబూబాబాద్ జిల్లా, గార్ల, ఫిబ్రవరి 13, నిజం న్యూస్:హైదరాబాద్ సెక్రటేరియట్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కలిసి, బంజారా (లంబాడీల) ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, జయంతికి ఫిబ్రవరి 15 నాడు ప్రభుత్వ అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ, వినతి పత్రాన్ని అందించిన, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.రాజ్ కుమార్ జాదవ్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు, వినతి పత్రం అందించిన, అనంతరం వెంటనే సెలవు దినం ప్రకటించే అంశంపైనా సి ఏం రేవంత్ రెడ్డి, దృష్టికి తీసుకెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం నుండి అధికారిక సెలవుపై ప్రభుత్వ ఆరర్, వచ్చేలా కృషిచేస్తానని "లంబాడీల ఐక్యవేదిక నాయకులకు" హామీ ఇవ్వటం జరిగిందని డాక్టర్ రాజ్ కుమార్ యాదవ్, మాట్లాడుతూ, సంబంధిత అధికారులతో సేవాలాల్ మహరాజ్ వారి జయంతికి అధికారిక ప్రభుత్వ సెలవు దినంపై సమన్వయం చేయాలని, డిప్యూటీ సీఎం అధికారులకు కూడా తెలిపినట్లు జాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర ఉద్యోగుల విభాగం నాయకులు బోడ భద్రు నాయక్ గారు, ముఖ్య సమన్వయకర్త గుగులోత్ రమేష్ జాదవ్, ఉద్యోగ విభాగం రాష్ట్ర కన్వీనర్ రాందాస్ నాయక్ రాష్ట్ర ఆర్గనైజర్ కన్వీనర్ గుగులోత్ ప్రవీణ్ నాయక్,రాష్ట్ర యూత్ వింగ్ ధనావత్ నవీన్,క్రీష్ణ రాథోడ్, కైలాష్ నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బంజారా ఉద్యోగులకు సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటించాలి

**- బంజారాల ఆరోగ్య దైవం సంతు సేవాలాల్**
**- లంబాడీల ఐక్యవేదిక డోర్నకల్ అసెంబ్లీ ఇన్చార్జి ప్రవీణ్ నాయక్.**



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఫిబ్రవరి 13 నిజం న్యూస్ బంజారా ఉద్యోగులకు సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటించాలని. లంబాడీల ఐక్యవేదిక డోర్నకల్ అసెంబ్లీ ఇన్చార్జి ప్రవీణ్ నాయక్ డిమాండ్ చేశారు.బంజారాల ఆరోగ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటిస్తే బంజారా ఉద్యోగులు తమ ఆరాధ్య దైవానికి ఘనంగా నివాళులు అర్పించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. బంజారా ఉద్యోగులకు సెలవు ప్రకటించడం వలన వారి మనోభావాలు దెబ్బతినకుండా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. మరిపెడ మండల కేంద్రంలో ప్రవీణ్ నాయక్ విలేకరుల సమావేశములో మాట్లాడుతూ అందరి దేవుళ్ళను గౌరవించాలి అని అన్నారు.సేవాలాల్ మహారాజ్ గొప్ప వ్యక్తి అని, ఆయన బోధనలు నేటికీ మనకు మార్గదర్శకంగా ఉన్నాయని అన్నారు.ఒక పని మొదలుపెడితే అది పూర్తయ్యే వరకు వదలకూడదు అనే సేవాలాల్ సందేశాన్ని వారు గుర్తు చేశారు.

# బాల్య వివాహ రహిత మండలంగా తీర్చిదిద్దుదాం..



**- జీవన్ ఆధార్ సొసైటీ డైరెక్టర్ సక్రు బాయి.**
**- ఎదిగే, వికసించే, చదువుకునే వయసులో బాలికలకు పెళ్లి చేయటం నేరం,: బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ లక్ష్మణ్ రావు..**

బయ్యారం :ఫిబ్రవరి. 13.(నిజం చెపుతాం )గురువారం బయ్యారం బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవన్ ఆధార్ సొసైటీ డైరెక్టర్ సాక్రు బాయి మాట్లాడుతూ పద్దెనిమిది సంవత్సరాలలోపు బాలికలకు, ఇరువయొక్క సంవత్సరాల లోపు బాలుడికి పెళ్లి చేయటం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహం జరిపించినా లేదా పాల్గొన్న ఏ వ్యక్తికైనా రెండు సంవ్సరాల కారాగార శిక్ష మరియు లక్ష రూపాయలు వరకు జరిమానా ఉంటుందని, అలాంటి బాల్య వివాహాలు ఆపటానికి సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 18001027222 లేదా 1098 సమాచారం అందించాలని, తల్లిదండ్రులు, సంరక్షకులు, బంధువులు, పెళ్లి పెద్దలు, పూజారులు, పాస్టర్లు, ఫాదర్లు, ఖాజీలు లేదా ఏ ఇతర వ్యక్తులైనా బాల్య వివాహాన్ని జరిపించినవారు, షామియానా, బ్యాండ్ మేళం, ఫోటో, వీడియో గ్రాఫర్లు, కళ్యాణ మండపం యాజమానులు, వడ్డించే వారు ఇలాంటి సేవలను అందించేవారు ఎవరైనా బాల్య వివాహానికి సహకరించినట్లైతే వారిపై చట్టపరంగా శిక్ష ఉంటుందని వారు వివరించారు. పాఠశాల లోని బాలికలకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్ గురించి వివరిస్తూ బాల్య వివాహ రహిత గ్రామం, మండలం దిశగా మనం అందరం కలిసికట్టుగా పని చేయాలని, బాల్య వివాహాల రహిత భారతదేశం కోసం పాటుపడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసక్తి ఉంటే హెల్త్ కేర్ లో అద్భుత అవకాశాలు

తొర్రూరు ఫిబ్రవరి 13(నిజం చెప్పుతాం)ఆసక్తి ఉంటే హెల్త్ కేర్ రంగంలో అద్భుత అవకాశాలు ఉంటాయని మండల వైద్యాధికారి బి.జ్వలిత అన్నారు. శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల ఫేర్ వెల్ డే గురువారం డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఘనంగా నిర్వహించారు. వీడ్కోలు పొందుతున్న ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కళాశాలతో అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు.కళాశాల ప్రిన్సిపల్ జాటోత్ రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బి.నందనాదేవి, డాక్టర్ ఎం.ప్రియాంకలతో కలిసి మెడికల్ ఆఫీసర్ జ్వలిత ప్రసంగించారు. ఒకప్పుడు మెడిసిన్, లైఫ్ సైన్స్ కోర్సులకు మాత్రమే అవకాశాలు ఉండవని, ప్రస్తుతం హెల్త్ కేర్ సంబంధించిన ఒకేషనల్ కోర్సులకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు.ఎంఎల్ టీ, ఎంపీహెచ్ డబ్ల్యు,ఈటీ,డెయిరీ కోర్సులు చేసిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఇంటర్ తో సమానంగా ఉండే వృత్తి విద్య కోర్సులతో ఉపాధి అవకాశాలు త్వరగా లభిస్తాయని తెలిపారు. వైద్యరంగంలో డాక్టర్లకు అనుసంధానంగా పనిచేసే సాంకేతిక, సహాయ సిబ్బంది అవసరం ఎంతో ఉందని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని దాని సహకారం దిశగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక నృత్యం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బి. అశోక్,డైరెక్టర్లు భూక్య శ్రీను,మచ్చ సాగర్,ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యాదగిరి నాయక్,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారులకు సమావేశం

**- మహమ్మద్ అహమ్మద్ ఖాన్, మలి విడత తెలంగాణ ఉద్యమకారులు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13,( నిజం న్యూస్)మహబూబాబాద్ లోని బైపాస్ దగ్గర ఒక ప్రైవేట్ స్థలంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలోఉద్యమకారులందరూ తమ అభిప్రాయాలు వెలిబుచ్చుతూ, ప్రస్తుత ప్రభుత్వం" తెలంగాణ ఉద్యమకారులకు 100 రోజులలో 250చదరపు గజముల ఇంటి స్థలం ఇస్తామని తన మేనిఫెస్టో"లో పొందుపరచడం జరిగింది. "గత ప్రభుత్వంలో ఉద్యమకారులకు న్యాయం జరగలేదు"కాబట్టి,తెలంగాణలో ఉద్యమకారులు అందరు దాదాపుగా ఈ" మ్యానిఫెస్టోని నమ్మి" కాంగ్రెస్ పార్టీని గెలిపించడం జరిగింది. 100 రోజులు కాస్త, 400 రోజులుదాటిపోయాయి.ఇప్పటివరకు ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేదు, ప్రయత్నం లేదు. మరో విషయం ఏమంటే "ప్రభుత్వం ప్రకటించిన ప్రతి పథకాలువేల,లక్షల కోట్ల" ఖర్చుతో కూడుకున్నవి. కానీ," ఉద్యమకారులకు ఇంటి స్థలం ఇవ్వడానికి ఎలాంటి ఖర్చు ఉండదు". రెవెన్యూ శాఖ కొంచెం శ్రమ తీసుకొని, ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి స్థలమిస్తే సరిపోతుంది. ఇలా చేయడానికి "ప్రభుత్వానికి ఒక్క పైసా కూడా అదనపు ఖర్చుఉండదు.అయినప్పటికీ," ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ విషయమై "ఉద్యమకారులు నెలాళ్ళుగాఎదురుచూస్తున్నారు. అయినా, నిరాశ కలుగుతుంది.ప్రభుత్వం ఏర్పాటు కాగానే "ఉద్యమకారులకు ఇంటి స్థలం ఇచ్చి, న్యాయం చేస్తామంటూ "ఉద్యమకారులపైపోలీస్ స్టేషన్లో కేసుల వివరాలు సేకరిస్తాం" అంటూ ఏడాది క్రితం " ఉద్యమకారులలో ఆశలు రేకెత్తించి,"ఇప్పుడు మౌనంవహిస్తోంది.ఈ విషయమై,250 చదరపు గజముల స్థలము విషయమై, ఉద్యమకారులకు 250 చదరపు గజముల స్థలం సాధించుటకు జరిగిన సమావేశంలో ఉద్యమకారులంతా ఎలాగైనా స్థానిక సంస్థల ఎన్నికలకంటే ముందే ఈ 250 చదరపు గజముల స్థలంకై ఉద్యమించాలని, స్థలం సాధించాలని, ఉద్యమకారులంతా ఏకగ్రీవంగా



తీర్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఉద్యమకారులుఅహ్మద్ ఖాన్, పుచ్చకాయల రామకృష్ణ, దార్ల శివరాజ్,నీలేష్ రాయ్,నదీమ్ ఖాన్,ఎస్కే ఖయ్యూం, చెక్కల అశోక్, అంబాల కుమార్ ,గంగుల శ్రీనివాస్ , తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యలమంచిలి తండాలో అయ్యప్ప ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాపు ప్రారంభం

**- నాణ్యమైన సేవలతో వ్యాపార అభివృద్ధి**
**- ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలి**
**- మాజీ సర్పంచ్ గుగులోత్ లాల్ సింగ్**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఫిబ్రవరి 13 నిజం న్యూస్ నాణ్యమైన సేవలతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని మాజీ సర్పంచ్ గుగులోత్ లాల్ సింగ్ అన్నారు. గురువారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని యలమంచిలి తండాలో ప్రొపరేటర్ ధరావత్ చైతన్య సురేష్ నాయక్ నూతనంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్,సీడ్స్ షాపు ను మాజీ సర్పంచ్ భూక్య కృష్ణ నాయక్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి అవకాశా లను అందిపుచ్చుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు.యువత తన కాళ్లపై తాను నిలబడేందుకు స్వయం ఉపాధి మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు.చేసే వ్యాపారంలో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి ప్రజల విశ్వాసం పొంది దినదినాభివృద్ధి చెందాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్యా కృష్ణ నాయక్,బానోత్ భద్రు, లంబాడిల ఐక్యవేదిక డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ బానోతు ప్రవీణ్ నాయక్ ,వీరన్న,వెంకన్న,రామకోటి,శంకర్,రామ,శ్రీహరి,తండా పెద్దలు,తండవాసులు,కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు ల నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది

**డాక్టర్ సురేందర్ నాయక్ డాక్టర్ రజిత నాయక్, ట్రైబల్ వర్కింగ్ జిల్లా అధ్యక్షుడు మనోహర్ చౌహాన్ ఆధ్వర్యంలో,**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లాలో గురువారం డాక్టర్, సురేందర్ నాయక్ ,డాక్టర్, రజిత నాయక్ ,సేవాలాల్ సేన ,ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా అధ్యక్షులు మనోహర్ చౌహన్ ఆధ్వర్యంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ 2025 నూతన క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్ నాయక్ మాట్లాడుతూ, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం జర్నలిస్టు నాయకులు వారి యొక్క అండదండలు మా పై ఉంటాయని వారి సహాయ సహకారాలు నాపై ఎప్పటికీ అలాగే ఉండాలని నాపై నమ్మకం ఉంచి క్యాలెండర్ ఆవిష్కరణ వచ్చిన విలేకరులకు ధన్యవాదాలు తెలపడం జరిగింది. అలాగే సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న అవినీతిపై జర్నలిస్టులు ఉక్కుపాదం మోపాలని గిరిజన జర్నలిస్టులకు ఎలాంటి అన్యాయం జరిగిన రాష్ట్రం దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు సహాయ సహకారాలు అందించాలని చెప్పడం జరిగింది .అలాగే ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా అధ్యక్షులు మనోహర్ మాట్లాడుతూ, మాపై నమ్మకం ఉంచి నేనున్నాను మీకు అని ముందుకొచ్చి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా క్యాలెండర్ను యాడ్ ఇవ్వడానికి ముందుకు వచ్చిన డాక్టర్ సురేందర్ నాయక్ కు ధన్యవాదాలు చేయడం జరిగింది .అలాగే సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా గొప్పదని వారికి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు గాని సహాయ సహకారాలు గాని జర్నలిస్టులపై ఉండాలని చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో దంత వైద్యులు సురేందర్ నాయక్ ,దంత వైద్యురాలు రజిత నాయక్ ,సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న నాయక్ ,నందు నాయక్ ,ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా నాయకులు మనోహర్ చౌహన్ ,టి టి డబ్ల్యూ జె ఏ రాష్ట్ర



నాయకులు శ్రీనివాస్ నాయక్ ,సంయుక్త కార్యదర్శి సీతారాం ,కోశాధికారి నరేందర్ ,ఎన్ టీవీ శ్రీనివాస్ ,రాజేందర్ నాయక్ ,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వం లేని వారు సిపిఎం కు రాజీనామా చేయడం విడ్డూరం

**- తప్పుడు ప్రకటనకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం ఖండన.**
**- కిసాన్ పరివార్ సీఈఓ ఇంకా లోతుగా పరిశీలించి మాట్లాడితే బాగుండేది.**
**- డాక్టర్ వివేక్ బహిష్కృత నేతలను తన దగ్గర ఉంచుకొని వీరికి అండగా ఉంటాను అని చెప్పడం ఆయన పెద్దవికానికి అనుగుణంగా లేదు.**
**- ఇలాంటి లంపేన్ శక్తులను తన దగ్గర పెట్టుకొని, ఇలాంటి మాటలు మాట్లాడమంటే కుక్క తోక పట్టుకొని గోదావరి ఈ దినట్లుగా ఉంటుంది.**
**- సూర్య ప్రకాష్ క్రమశిక్షణ ఉల్లంఘించిన పార్టీ సభ్యత్వాన్ని ఫిబ్రవరి 8న రద్దు చేశాం.**
**- శాంతి కుమార్ 2024 సభ్యత్వ ప్రాతిపదికన జరిగిన మహాసభకు హాజరై దానిని చూయించి పార్టీ సభ్యుడిని అని చెప్పుకుంటున్నాడు. అది అవాస్తవం.**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సూర్ణపు సోమయ్య, గుణగంటి రాజన్న, ఆకుల రాజు, అల్వాల వీరయ్యులు.**


మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, (నిజం న్యూస్)సభ్యత్వం లేని వారు సిపిఎం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉంది. ఇలాంటి ప్రకటనతో సిపిఎం పార్టీలో ఎలాంటి అలజడులు లేవని, ఇలాంటి తప్పుడు ప్రకటనలను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య, గుణగంటి రాజన్న, ఆకుల రాజు, అల్వాల వీరయ్యులు తీవ్రంగా ఖండిస్తున్నాం.మాలోత్ శాంతి కుమార్, కేలోత్ సాయికుమార్, బుక్యా శ్రీకాంత్, అజ్మీర ప్రవీణ్ మీడియా సమావేశం పెట్టి సిపిఎం కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వీరు ఎవరు కూడా సిపిఎం పార్టీ సభ్యులు కారు. వీరు గతంలో 2024 సభ్యత్వం మాత్రమే చెల్లించారు. 2025లో తాము చెల్లించమని చెప్పడంతో వారు సభ్యులు కాదు. సూర్యప్రకాష్ క్రమశిక్షణ ఉల్లంఘించినందున పార్టీ సభ్యత్వాన్ని ఫిబ్రవరి 8న రద్దు చేశాం. శాంతి కుమార్ 2024 సభ్యత్వ ప్రాతిపాదికన జరిగిన మహాసభకు హాజరైతే దానిని చూయించి పార్టీ సభ్యుడు అని చెప్పుకుంటున్నారు అది అవాస్తవం.సామాజిక సమస్యలపై నిరంతరం పోరాటం చేసేది సిపిఎం పార్టీ. వీరు అనుసరించిన తప్పుడు పద్ధతుల మూలంగానే ఇలాంటి స్థితిలో ఉన్నారు. పిల్ల చేష్టలకు పోయి అజ్ఞానంతో తప్పుడు ప్రకటనలు చేసినంత మాత్రాన సిపిఎం పార్టీ సామాజిక వర్గంకు అన్యాయం చేస్తున్నట్లు కాదు. ఇప్పుడు మాట్లాడే నేతలు అంతా సిపిఎం ప్రజా సంఘాల ద్వారా తర్ఫీదు పొంది నాయకులుగా గుర్తింపు పొందిన వారే. సిపిఎం లో అనేక మంది గిరిజన సభ్యులు, నేతలు వివిధ స్థాయిల్లో ఉన్నారు. ఇప్పటికైనా సిపిఎం పార్టీ పై చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలి. ప్రజలను, ప్రజాతంత్ర వాదులను తప్పుదోవ పట్టించే విధంగా ప్రకటనలు చేయవద్దని హెచ్చరిస్తున్నాము.

**కిసాన్ పరివార్ సీఈవో వివేక్ ఇంకా లోతుగా పరిశీలించి మాట్లాడితే బాగుండేది. ..**

కిసాన్ పరివార్ అధినేత డాక్టర్ వివేక్ బహిష్కృత నేతలను తన దగ్గర ఉంచుకొని తాను మొత్తం పరిశీలించాను వీరికి అండగా ఉంటాను భవిష్యత్తులో ఇంకెవరు వచ్చిన వారికి కూడా అండగా ఉంటానని చెప్పడం ఆయన యొక్క పెద్దరికానికి అనుగుణంగా లేదని మరింత లోతుగా ఈ విషయాన్ని పరిశీలిస్తే వారికి అర్థం అవుతుందని ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం వారికి సూచన చేసింది. అలాగే ఇలాంటి లంపెన్ శక్తులను తన దగ్గర పెట్టుకొని ఇలాంటి మాటలు మాట్లాడడం అంటే కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదినట్లు ఉంటుందని ఈ సందర్భంగా సూచన చేశారు.

# సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటించాలి

తొర్రూరు ఫిబ్రవరి 13(నిజం చెప్పుతాం) ఫిబ్రవరి 15న సేవాలాల్ మహరాజ్ జయంతి రోజు ప్రభుత్వ అధికారిక సెలవు దీనంగా ప్రకటించాలని పాలకుర్తి నియోజకవర్గం సేవాలాల్ మహారాజ్ మరియు మేరమయ్యాడి గుడి నిర్మాణ కమిటీబంజారా ఎంప్లాయిస్ అధ్యక్షులు ధరావత్ కిషన్ నాయక్ కోరారు.మాట్లాడుతూ బంజారా (లంబాడీల) ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతికి రోజు ప్రభుత్వం సెలవు ప్రకటించాలని కోరారు.రాష్ట్రంలో దాదాపుగా 40 లక్షల ఆదివాసి గిరిజనలు ఉన్నారని,భారతదేశ వ్యాప్తంగా కోట్ల ప్రజలు సంత్ సేవాలాల్ జయంతిని ఎంతో పవిత్రంగా జరుపుకుంటారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంత్ సేవలాల్ మహరాజ్ జయంతి రోజు సెలవు దినంగా ప్రకటించి జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే జరపాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సేవాలాల్ మహారాజ్ మరియు గుడి నిర్మాణ కమిటీ సభ్యులు ధరావత్ నెహ్రూ, వాంకుడోత్ రవి, భీమా, కవిత తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ ఇన్సూరెన్స్ చెక్ అందించిన పి. ఏ. సి. యస్. చైర్మన్ మూల. మధుకర్ రెడ్డి...



బయ్యారం :ఫిబ్రవరి. 13.(నిజం చెపుతాం )బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు గా కలిగి ఉండి 59 సంవత్సరాల లోపు చనిపోయిన వారికి గ్రూప్ ఇన్సూరెన్స్ క్రింద 50,000/- బయ్యారం సొసైటీ చైర్మన్ శ్రీ మూల మధుకర్ రెడ్డి గారు చేతుల మీదుగా,రామచంద్రపురం గ్రామపంచాయతీ బానోత్ దేవ్లా గారి కుమారుడు బానోత్ మంగీలాల్ గారికి సొసైటీ ఆవరణలో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బయ్యారం సొసైటీ సీఈఓ,రైతులు: తగిర వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# వంద పడకల హాస్పిటల్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

## - లెఫ్ట్ పార్టీల డిమాండ్.

తొర్రూర్ ఫిబ్రవరి 13 (నిజం చెప్పుతాం) డివిజన్ కేంద్రమైన తొర్రూరులో పేద బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ప్రభుత్వ వైద్యం కోసం మజ్జూరైన వంద పడకల ప్రభుత్వ హాస్పటల్ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని సిపిఐ రాష్ట్ర నాయకులు సమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోకులు డిమాండ్ చేశారు. తొర్రూరులోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన మూడు పార్టీల నాయకుల సమావేశం నేడు జరిగింది. ఈ సమావేశానికి హాజరైన నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ప్రజలకు అవసరమైన డిమాండ్లను సాధించటం కోసం ఉద్యమం సాగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిపోయిన ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ముఖ్యమైన ప్రభుత్వ ఆస్పటల్ నిర్మాణాన్ని చేపట్టకపోవడం బాధ్యతారహిత్యమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం0 100 పడకల హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం మాటలతో కాలయాపన తప్ప ఆచరణలో అడుగు ముందుకు పడటం లేదని అన్నారు. తొర్రూరు ప్రాంతం పేరుతో సబ్ ట్రెజరీ ఆఫీస్ వేరే దగ్గర ఉందని దాన్ని తొర్రూరులో ఏర్పాటు చేయటంలో నేటి ప్రభుత్వం కూడా విఫలమైందని అన్నారు. తొర్రూరు పట్టణంలో డ్రైనేజీ పనుల పురోగతిలో సిసి రోడ్ల నిర్మాణాలు, తొర్రూరు పెద్ద చెరువు వద్ద నిలిచిపోయిన మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని వాటిని గుర్తించి పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. పరిష్కారం కోసం దశల వారి ఆందోళనకు సిద్ధమైనట్టు వారు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రజలు మా పోరాటంలో భాగస్వామ్యం కావాలని వారు



పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు హెూమ బిక్షపతి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకుబ్, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, బానోతు లక్ష్మణ్, వెంకటేశ్వర్లు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కుంభమేళాని దర్శించుకున్న భక్తుడు కేశవులు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 13 (నిజం చెపుతాం)ఉత్తరప్రదేశ్ లో ప్రయాగ్రా జంక్షన్ సంగమం స్టేషన్లో కుంభమేళా జరిగే ప్రదేశానికి ఏదుల గ్రామానికి చెందిన భక్తుడు రాగిరి కేశవులు కుంభమేళ దైవదర్శనానికి వెళ్లి దర్శనం చేసుకొని, గురువులను,మరియు దేవాలయాలు అయోధ్య, కాశీ, కుంభమేళా,దేవాలయాలు తిరిగి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రదేశానికి సంగనమోని కిషోర్,భరత్,మహేష్,నూతన్, పాల్గోన్నారు.



# అక్రమ ఇసుక వ్యాపారం చేసేవారిపై కఠిన చర్యలు

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 13 (నిజం చెపుతాం)జిల్లాలో ఇసుక అవసరం ఉన్నవారు మన ఇసుక వాహనం ద్వారానే తీసుకోవాలి, దళారులను ఆశ్రయించవద్దు.ఈ విషయంలో ప్రజలకు ఏమైనా సమస్యలు తలెత్తితే కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,జిల్లా ప్రజల అవసరం మేరకు మన ఇసుక వాహనం ద్వారా ఇంటి వద్దకే ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని, ఇసుకకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడు ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.వనపర్తి జిల్లాలో అక్రమ ఇసుక



వ్యాపారం చేసేవారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.జిల్లాలో 12 ఇసుక రీచ్ లు ఉన్నాయని, గృహ నిర్మాణాలు చేపడుతున్న జిల్లా ప్రజలకు మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకే ఇసుక ఇంటి వద్దకు సరఫరా చేస్తున్నామని తెలిపారు.ఇసుకకు సంబంధించి ఏమైనా సమస్యలు ఎదురైనట్లయితే ఐ డి ఓ సి లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 08545-233525 కు కాల్ చేసి తెలపవచ్చని చెప్పారు. నేరుగా వచ్చి సమస్య తెలియజేయాలనుకునేవారు ఐడిఓసి లోని రూమ్ నెంబర్ 115 కి వచ్చి తమ సమస్యలను తెలియజేసి సహాయం పొందవచ్చు అని చెప్పారు. ఉదయం ఆరు గంటల నుంచి, సాయంత్రం 6 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

# నూతన రెస్టారెంట్ ను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 13 (నిజం చెపుతాం)రెస్టారెంట్ ఓనర్ ఏ రఘునందన్ గౌడ్ గారి ఆహ్వానం మేరకు నూతన అమృతం రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు.వనపర్తి పట్టణంలో గురువారం రోజు మర్రికుంట దగ్గర నూతన అమృతం రెస్టారెంట్ ను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి.రెస్టారెంట్ లో నాణ్యమైన మంచి రుచికరమైన భోజనం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ గారు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య మాజీ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు చీర్ల సత్యం సాగర్ నక్క రాములు లక్ష్మీ రవి యాదవ్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ సత్యమ్మ శరవంద భువనేశ్వరి శ్యామ్ జంపన్న వినోద్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మాజీ కౌన్సిలర్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు గంధం కృష్ణ బాబు ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సూరి వెంటూరు శ్రీనివాస్ రెడ్డి రఘుపతిరావు మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అయూబ్ కాన్ మాజీ కౌన్సిలర్ చుక్క రాజు ఉమ్మల రాములు చీర్ల అంజి చీర్ల జనార్దన్ చీర్ల నాగరాజు రంజిత్ రఘు యాదవ్ తిరుపతయ్య వసీం ఇర్ఫాన్ జాంగిర్ అస్లాం ఖాజా బాబా బషీర్ హమీద్



మోహన్ రాజ్ భాస్కర్ చుక్కయ్య శెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# వైభవంగా స్వామి వారి కళ్యాణం - పరవశించిన భక్తజనం



హుజూర్ నగర్ ఫిబ్రవరి 13 నిజం చెపుతాం న్యూస్హుజూర్నగర్ సమీపంలోని ఫణిగిరి గట్టుపై స్వయం వ్యక్తంగా వెలసిన సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహెూత్సవం గురువారం తెల్లవారుజామున అర్చకులు వైభవంగా నిర్వహించారు. మేళ తాళాలతో స్వామి వారిని గట్టుపై నుంచి కళ్యాణ వేదికకు తరలివచ్చారు. మొదట 108 దివిటీలతో ఎదుర్కోలు ఉత్సవం జరిగింది. స్వామివారి వైపు అర్చకులు మురళి కృష్ణమాచార్యులు, అమ్మవారి వైపు యాగ్నీకులు వేదాంతం మోహన కృష్ణమా చార్యులు ఎదురుకోలు ఉత్సవాన్ని చెలోక్తులతో ఆద్యంతం వైభవంగా నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు స్వామి వారికి సమర్పించారు. తెల్లవారుజామున బ్రాహ్మి ముహూర్తంలో స్వామివారి కి అమ్మవారికి గూడ జిలకరను అర్చక స్వాములు అలంకరించారు. మొదట విశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యాహవాచనం చేసి కంకణ ధారణ ను అర్చకులు వేదోక్తంగా నిర్వహించారు. పాదప్రక్షాళన చేసి అమ్మవారి మెడలో మంగళసూత్రాన్ని అలంకరింపజేశారు. గుట్ట కింద కళావేదికపై రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం వారిచే డ్యాన్స్ బేబీ డ్యాన్స్ అత్యంతం ఉర్రు తలూగించింది. మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సీతారామచంద్రస్వామి అన్నదాన కమిటీ వారిచే అన్నదానం జరిగింది. గట్టుమీద స్టేజిపై అన్నమయ్య భజన మండలి, గీతా గోవిందం భజన మండలి వారిచే భజన కార్యక్రమం ఆద్యంతం రసరమ్యంగా సాగింది. ముఖ్యంగా రామా విడువను నిన్ను, మనసారా హరి భజన చేయరా కీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళ్యాణోత్సవం సందర్భంగా గుట్టపై మంచినీటి సౌకర్యం, ప్రథమ చికిత్స కేంద్రం, ప్రసాద వితరణ మొదలగు ఏర్పాటును చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పుర ప్రముఖులుభక్తులు, స్టానా, అర్చకులుదేవాలయ అభివృద్ధి సమితిసభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 13 (నిజం చెపుతాం)హైడ్ క్రాఫ్ట్ ఏదైతే చేతివృత్తుల వారి నైపుణ్య అయినా హ్యాండ్ క్రాఫ్ట్ హైదరాబాద్ మరియు వనపర్తి జిల్లా స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో స్వర్ణకారులకు సైబర్ నేరాల అవగాహన కార్యక్రమం గురువారం రోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని బ్రహ్మంగారి గుడిలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాల అవగాహన కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సైబర్ నేరాల పట్ల స్వర్ణకారుల ప్రభుత్వంగా ఉండాలని ఎస్పీ గారు అన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా బ్యాంకు, ఆన్లైన్ మోసాలు, సోషల్ మీడియా, ఫేస్బుక్, ఫోన్ కాల్స్, వాట్సాప్, లింకులు పట్ల జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ వ్యక్తిగత సమాచారంతో సైబర్ నేరగాళు నేరాలకు పాల్పడుతున్నారని అటువంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని వారు అన్నారు వ్యక్తిగత సమాచారం చోరీ చేయడం నష్టాలు కలిగించడం వంటి సంఘటనలు ఎక్కువగా




జరుగుతున్నాయని పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు అన్నారు అంతేకాక రోజువారి వాడే మొబైల్స్ లో ల్యాప్టాప్ల ద్వారా మన డేటాని హ్యాక్ చేసి పలు రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండటానికి డైజేషన్ ఫౌండేషన్, గూగుల్ సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ బ్రహ్మచారి వనిత జ్యోతి అధ్యక్షురాలు ఏకే ఖమర్ రహమాన్స్వర్ణకార సంఘాల ప్రతినిధులు మరియు స్వర్ణకారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను అమలు చేయాలి

## - 20 వ తారీకున చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

గరిడేపల్లి ఫిబ్రవరి 13(నిజం చెపుతాం)సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. గురువారం రోజు జరిగిన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు పాల్గొని మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రైతు భరోసాను వెంటనే ఇవ్వాలని అలాగే రైతులకు ఇచ్చినటువంటి రెండు లక్షల రూపాయల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఎకరాకి 15 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రామాలలోని పేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని అలాగే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మా శెట్టి అంజయ్య, సీనియర్ నాయకులు చనగాని పెద్ద సాంబయ్య, చనగాని లక్ష్మయ్య, కామల్ల శ్రీను, అలవల శ్రీను, చామకూరి వెంకటయ్య, వల్లపు దాసు వెంకటయ్య, వల్లపు దాసు నరేష్, జిలకర ముత్తయ్య, జిలకర రేణుక, సువార్త, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు సంతోష, మల్లేష్, వెంకటమ్మ, అచ్యుత్, రాంబాబు, నరేష్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యంతో బాధపడుతున్న బాధితుడికి ముత్తూట్ ఫైనాన్స్ వారి ఆర్థిక సహాయం



హుజూర్ నగర్ ఫిబ్రవరి 13 నిజం చెపుతాం న్యూస్ మండల పరిధిలోని వేపల సింగారం గ్రామానికి చెందిన ఉల్లెందుల రాజేష్ అనారోగ్యంతో బాధ పడుతుండగా హుజూర్ నగర్ కు చెందిన ముత్తూట్ ఫైనాన్స్ వారి ఎం జార్జి ఫౌండేషన్ ద్వారా రూ 30000/-ఆర్థిక సహాయం బ్రాంచ్ మేనేజర్ పి నరేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంతో బాధపడుతున్న వారికి ముత్తుట్ ఫైనాన్స్ వారి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ కుందూర్ శ్రీనివాస్ రెడ్డి, మౌలాలి ,మలోతు శంకర్, వడ్లానపు సత్యనారాయణ, వెంకన్న, లక్ష్మీనారాయణ, ఫరీద్, చక్కర రామిరెడ్డి, ఉల్లెందుల అంకమ్మ పాల్గొన్నారు.

## మండలంలో 7ఎంపీటీసీలు 42 పోలింగ్ బూతులు



నేరేడుచర్ల ఫిబ్రవరి, 13 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలంలో 7 ఎంపీటీసీ స్థానాలకు 42 పోలింగ్ బూతులు ఏర్పాటు చేసినట్లు ఎం.పి.డి.ఓ .సోమ సుందర్ రెడ్డి సమావేశంలోతెలిపారు ఆయన గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల ప్రచురణ కోసం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతూ మండలంలో 22411 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు, దాచారం 3014, మేడారం 3998, కల్లూరు 2082, పెంచికల్ దిన్న2531, సోమవరం2768, చిల్లేపల్లి 2940, దిర్శించర్ల 5078 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు, పోలింగ్ బూతులపై ఏమైనా అభ్యంతరాలు సూచనలను ఈనెల 14 వరకు తెలపాలన్నారు, ఈనెల 15న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురిస్తామని పేర్కొన్నారు, ఈ సమావేశంలో ఇన్ చార్జి ఎంపీ ఓ వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు, సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శీను, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య, బి.ఆర్.ఎస్. పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరిసైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మండల ఎస్టీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమావత్ పాండు నాయక్, మోదాల వెంకట సైదులు, మరి నాగేశ్వరరావు, కొమ్మరాజు వెంకట్, సత్యానంద్, వెంకట్, మండల పరిషత్ సిబ్బంది కోటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సరోజినీ నాయుడు జయంతి

**- ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఆధ్వర్యంలో.**



నేరేడుచర్ల ఫిబ్రవరి ,13 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ·భారతదేశ మొదటి మహిళా గవర్నర్ శ్రీమతి సరోజినీ నాయుడు జయంతి, ఆంగ్లభాష దినోత్సవం, జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గురువారం సరోజినీ నాయుడుచిత్రపటానికి పలువురు ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం గాంధీ, నేహ్రూ తదితర నాయకులతో కలసి అలుపెరగని పోరాటం చేసిన మహా గొప్ప నాయకురాలు, ఆంగ్ల బాషపై మక్కువతో ఎన్నో కవితలు రాసి నైటింగేల్ ఆఫ్ ఇండియా భారత కోకిలగా పిలవబడ్డారని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాస్, వీరబాబు, సైదులు, జానకిరాములు, వెంకటేశ్వరరావు, నాగమణి,మాధవి, జానయ్య, భానుమతి, యాదగిరి, శ్రీనివాసరావు, విజయలక్ష్మి, సరస్వతి, రషీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టుకొని కేసు నమోదు

**- నేరేడుచర్ల ఎస్.ఐ.రవీందర్ నాయక్.**




నేరేడుచర్ల ఫిబ్రవరి, 13 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలం దాచారం గ్రామ శివారులో గల మూసి నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 2 ట్రాక్టర్ లను గురువారం పట్టుబడి చేసి అట్టి ట్రాక్టర్ డ్రైవరు , ఓనర్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది. నేరేడుచర్ల పోలీస్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల బరిలో జనసేన పార్టీ పోటీ పడుతుంది

**- జనసేన పార్టీ శాశ్వత గుర్తు గాజు గ్లాస్.**

నేరేడుచర్ల ఫిబ్రవరి, 13 నిజం చెపుతాం న్యూస్:త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని హుజూర్ నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ సరికొప్పులనాగేశ్వరావు అన్నారు, ఆయన గురువారం నేరేడుచర్లలో ఎన్నికల కమిషన్ జనసేన పార్టీకి ఎన్నికలలో పార్టీశాశ్వత గుర్తు గా గ్లాస్ గుర్తును కేటాయించిన సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపిటిసి, జడ్ పి టిసి, మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు వెల్లడించారు, ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన 21 స్థానాల్లో గెలుపొందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు, ఆంధ్రప్రదేశ్



రాష్ట్ర డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ చేపడుతున్న అభివృద్ధి పనులను తెలుగు రాష్ట్రాల ప్రజలు గమనిస్తున్నారని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో కూడా అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసినట్లు తెలిపారు, గతంలో జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసి ప్రజాభిమానం పొంది సాధించిన ఓట్ల శాతాన్ని పరిశీలించి గ్లాస్ గుర్తును కేటాయించడం పట్ల ఆయన ఎన్నికల కమిషన్ కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ గుర్తు కేటాయించడం పట్ల ఓట్ల శాతం పెరిగి మరిన్ని విజయాలు సాధించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు, రాష్ట్రంలో భవిష్యత్తులో జరిగే శాసనసభ ఎన్నికల్లో గెలుపొంది అసెంబ్లీలో జనసేన పార్టీ ప్రవేశిస్తుందని ధీమా వ్యక్తం చేశారు, ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు శివ సాయి, గోవర్ధన్, కొమ్మరాజు శీను, కీసర నరేష్, పి ల్లుట్ల రమేష్, సాయి చరణ్, చందు, మల్లయ్య, రామ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# జన్మదిన శుభాకాంక్షలు...

కోదాడ రూరల్ న్యూస్ కూచిపూడి, ఫిబ్రవరి 13( నిజం చెపుతాం )సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ ప్రాంతంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గారి నివాసంలో సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గం కోదాడ మండలం కూచిపూడి గ్రామం మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ యువకుడు డైనమిక్ లీడర్ బిఆర్ఎస్ పార్టీ కోదాడ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు జన్మదిన వేడుకలు కోదాడ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నియోజకవర్గం ఇన్చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ గారి ఆధ్వర్యంలో వారి నివాసంలో ఘనంగా జరిగించినారు. వారు ఈ సందర్భంగా



మాట్లాడుతూ దీర్ఘాయుష్మంతుడై నిండు నూరేళ్లు జీవిస్తూ ఇంకా భవిష్యత్తులో సమాజానికి సేవ చేస్తూ ఈ నియోజకవర్గంలో పార్టీ పరంగా అందరికీ అందుబాటులో ఉండి ప్రజల యొక్క సమస్యలపై నిత్యం పోరాడాలని ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు పొందుకోవాలని వారు హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీమతి కవిత రాధా రెడ్డి గారు మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, శెట్టి సురేష్ నాయుడు గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.

## గీత కార్మికుని మృతి...

అనంతగిరి రూరల్ న్యూస్ ఖానాపురం, ఫిబ్రవరి13 ( నిజం చెపుతాం )సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం అనంతగిరి మండలం ఖానాపురంకు చెందిన గీత కార్మికుడు, తాడిచెట్టు పై నుండి పడి అక్కడికక్కడే మృతి చెందిన పోలంపల్లి వీరయ్య మృతదేహాన్ని కోదాడ ప్రభుత్వ హాస్పటల్లో సందర్శించి వారి కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేసిన తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు. ఆయన మాట్లాడుతూ ఉదయం రోజువారీగా తాటి చెట్లు ఎక్కుటకు వెళ్లి ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి క్రింద పడి తలకు బలమైన గాయాలు కాగా అక్కడికి అక్కడే వీరయ్య మృతి చెందినారు. జీవనోపాధి కొరకు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తూన్న కడు పేద కుటుంబ మైన వీరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని బిసి కార్పొరేషన్ నుండి దహన ఖర్చులకు 25 వేల రూపాయలు ఇవ్వాలని , ఎక్స్ గ్రేషియా వెంటనే ప్రభుత్వము తక్షణ సహాయము 10 లక్షలు ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు జెర్రిపోతుల నాగేశ్వరావు, కాసాని రాముడు, గాద వెంకన్న ,ఉయ్యాల



వెంకటయ్య, వెలుగూరి భాస్కర్ ,జెర్రిపోతుల శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

# సాయి మందిరంలో ప్రత్యేక పూజలు,అన్నదానం

కోదాడ రూరల్ న్యూస్ నల్లబండగూడెం, ఫిబ్రవరి 13 ( నిజం చెపుతాం ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం అనంతగిరి మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామ పరిధిలో రామాపురం క్రాస్ రోడ్ వద్ద, సాయి మందిరంలో ఐత వెంకప్ప నాయుడు అనూష దంపతుల కుమారుడు కుషాల్ చౌదరి జన్మదిన వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కుశాల్ చౌదరి తల్లిదండ్రులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అక్క జాన్వీ చౌదరి, కంచర్ల లక్ష్మి, మహేందర్, దేవాలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, అర్చకులు సాయి శర్మ, రమాదేవి భక్తులు పాల్గొన్నారు.





# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి...






**- చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో డయాలసిస్ సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.**

ఫిబ్రవరి 13(నిజం న్యూస్)ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించారు. మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డ్, గర్భిణీ స్త్రీల వార్డ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు.ఇన్ పేషెంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేపడుతున్న డయాలసిస్ సెంటర్ పనులను ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారు. 5 డయాలసిస్ యూనిట్ల ఏర్పాటు పనులను పురోగతిని అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు మరియు సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో త్రీఫేస్ విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టీ ఎస్ ఎం ఐ డి సి డిఈ ను ఆదేశించారు. కలెక్టర్ స్థానికులతో మాట్లాడారు వారు గిరిజనులు అధికంగా నివసించే ఈ ప్రాంతంలో డయాలసిస్ సేవలను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా స్థానికులు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో దంత వైద్యులు ఉన్నప్పటికీ మెరుగైన వైద్యం అందించడానికి తగిన పరికరాలు లేవని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చుట్టుపక్కల గ్రామాల్లో సికి సెల్ ఎనిమియా మరియు తల సేమియా వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారు రక్తం మార్పిడి చేయించుకొనుటకు భద్రాచలం వెళ్లవలసి వస్తుందని, కావున రోగులకు ఇబ్బంది కలగకుండా బ్లడ్ బ్యాంకును ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టర్ ను కోరారు.కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి కావలసిన సామాగ్రి కి సంబంధించిన ప్రతిపాదనలు పంపవలసిందిగా అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందువలన ఎన్నికల అనంతరం ప్రతిపాదనలు పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని తెలిపారు.కలెక్టర్ వెంట డి సి హెచ్ ఓ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపర్డెంట్ సాయి వర్ధన్, డాక్టర్లు కాంత్, జగన్, డయాలసిస్ ఆపరేషన్ మేనేజర్ భాస్కర్, టి ఎస్ ఎం ఐ టి సి ఇంజనీర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.....

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు




**- ఇసుక రీచ్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**



ఫిబ్రవరి 13(నిజం న్యూస్)నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హెచ్చరించారు.గురువారం చర్ల మండలంలో గల చింతకుంట, మొగళ్లపల్లి ఇసుక ర్యాంప్ లను పరిశీలించారు..ఈ సందర్భంగా ఇసుక రీచ్ లలో స్టాక్ రిజిస్టర్లు మరియు స్టాక్ పాయింట్లను పరిశీలించారు.లోడింగ్ చేస్తున్న ట్రాక్టర్ మరియు లారీల లోడింగ్ వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఇసుక రీచ్ లో రోజువారీ ఎన్ని లారీలు లోడింగ్ అవుతున్నాయాంటూ సొసైటీ మహిళా సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ర్యాంపులో ఉన్న ఇసుక నిల్వలను పరిశీలించారు. సొసైటీ సభ్యుల పని వేళలు,వే బిల్లులపై ఆరా తీశారు.అనుమతుల్లేకుండా ఇక ఇసుక తీసుకువెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట చర్ల తాసిల్దార్ ఎం శ్రీనివాస్,మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన.. ఎమ్మెల్యే..



చర్ల ఫిబ్రవరి 13 (నిజం న్యూస్) మండలంలోని అబ్రాసి బండల సమీప ఎదిర గుట్టల వద్ద చిన్న మేడారంగా పేరుందిన సమ్మక్క సారలమ్మ వనదేవతలను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గురువారం దర్శించుకున్నారు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులను చెల్లించు కొన్నారు. ఆయన వెంట భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ. మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సీమలమర్రి మురళీకృష్ణ ఆవల విజయభాస్కర్ రెడ్డి. ముమ్మ నేని అరవింద్. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మొక్కజొన్న పొలాలను పరిశీలించిన ఆత్మ కమిటీ చైర్మన్



బోనకల్ ఫిబ్రవరి13, నిజం చెపుతాం : గురువారం ఆలపాడు %ഃ% 'నారాయణపురం మేజర్ కాలువ పంట పొలాలను ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎకరంకు నీరు అందుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అందనీ రైతులు ఎవరైనా ఉంటే ఆధర్యపడవద్దని ప్రతి ఎకరానికి నీరు అందిస్తామని వారు తెలియజేశారు. నీరు అందని పక్షంలో అధికారులతో మాట్లాడి చివరి ఆయకట్టు భూములకు నీరు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ పాపారావు. రైతులు షేక్ దస్తగిరి మరిది లింగయ్య రాయల సురేందర్ . ఈఓ రజిత పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 15 కేసీఆర్, పుట్టినరోజు సందర్భంగా వృక్షార్షన కార్యక్రమం



భద్రాచలం ఫిబ్రవరి 13 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,:పోస్టర్ విడుదల చేసిన జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు,తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు. అవర భగీరధులు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు,పుట్టినరోజు సందర్భంగా ఫిబ్రవరి 17న తెలంగాణ రాష్ట్రంలో హరితసేన ఆధ్వర్యంలో వృక్షార్చన కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్క గులాబీ సైనికుడు కేసీఆర్ అభిమానులు ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటాలని తెలంగాణని హరితవనం గా మార్చాలనింగాకాంతారావు,పిలుపునిచ్చారు.వృక్షార్షనవాల్.పోస్టర్లనుస్థానికఅంబేద్కర్.సెంటర్లోఆవిష్కరించారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, హరితసేన నియోజకవర్గ నాయకులు కీసర యువరాజు నాయకుల గుంజ ఏడుకొండలు, అయినాల రామకృష్ణ,ఇమంది నాగేశ్వరరావు, రోహిత్ పాషా,లంకపల్లి విశ్వనాద్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మకు ప్రత్యేక పూజలు...







**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు.. రేగా**

చర్ల పిబ్రవరి13 (నిజం న్యూస్ ) భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మండల పర్యటన లో బాగంగా గురువారం మండలం లోని అబ్రాసి బండల సమీప ఎదిర గుట్టల వద్ద చిన్న మేడారంగా పేరుందిన సమ్మక్క సారలమ్మవారులను దర్శించుకున్నారు జాతర సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు వాసం ముసలయ్య కుర్సం రాంబాబు ఆధ్వర్యంలో గిరిజన సంప్రదాయాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ పార్టీ సీనియర్ నాయకులు పంజా రాజు కాకి అనిల్ తడికల బుల్లేబ్బాయి ఎస్టీ సెల్ అధ్యక్షులు తుర్రం రవికుమార్ బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు బీసీ సెల్ కార్యదర్శి వేములవాడ క్రిష్ణ మండల మహిళా నాయకురాలు పోలూరి సుజాత మహిళా ఉపాధ్యక్షురాలు కుప్పల సౌజన్య కుప్పల నిరంజన్ టౌన్ కార్యదర్శి గాదంశెట్టి కిషోర్ టౌన్ యూత్ కార్యదర్శి కుక్కడప్పు సాయి సృజన్ ఆర్ఎంపీ రాజు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే,ఎంపీలను అడ్డుకున్నారు అనేది ఆ వాస్తవం

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి..**

మాడ్గుల ఫిబ్రవరి 13 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్,అందుగుల,మాడ్గుల, కోల్కులపల్లి గ్రామాలలో ఈనెల 12న కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లు వచ్చిన సందర్భంగా అందుగుల, ఇర్విన్ గ్రామాలలో ప్రజలు అడ్డుకున్నారు అని కొన్ని పత్రికలలో ప్రచురితమైన వార్తలు అవస్తవం అని మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన యేడాది కాలంలోనే కోట్లాది రూపాయలతో మాడ్గుల మండలాన్ని అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్ష పార్టీల నాయకులకు మింగుడు పడక లేనిపోని ఆరోపణలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తామని ఆయన అన్నారు.ఇర్విన్ రిజర్వాయర్ నిర్మాణానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వమే 14 వందల ఎకరాలలొ భారీ ప్రాజెక్టు నిర్మించి ఇక్కడ నుండి నల్గొండ జిల్లాలోని చింతపల్లి, గొట్టుముక్కుల,శివన్న గూడెం ప్రాజెక్టులకు నీటిని కాల్వ ద్వారా పంపే ఏర్పాటు చేసిందని ఆయన గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన నిర్ణయాలనే కొనసాగిస్తుందని ఆయన తెల్చి చెప్పారు.ఇర్విన్ మండల విషయానికి వస్తే గత ప్రభుత్వంలో గెజిట్ విడుదల చేశారని మా గ్రామాన్ని నూతన మండలం గా ఏర్పాటు చేయాలని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎంపీకి,ఎమ్మెల్యేకు ఆ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రిజర్వాయర్ లొ భూములు కోల్పోయే బాధితులు,కొంతమంది బిజెపి నాయకులు,గ్రామస్తులు మండల ఏర్పాటుపై,రిజర్వాయర్ నిర్మించొద్దని ప్లకార్డులు పట్టుకొని ఎంపీ మల్లు రవికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి పత్రాలు ఇచ్చారు తప్ప వారి వాహనాలకు ఎక్కడ అడ్డు తలిగిన దాఖలాలు లేవని ఆయన పేర్కొన్నారు. అందుగుల వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఎమ్మెల్యే ఎంపీలకు గ్రామస్తులు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించిన ప్రయోజనం లేకపోవడంతోనే ప్రస్తుత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి,ఎంపీ మల్లు రవి దృష్టికి తీసుకొచ్చారు తప్ప ఎంపీ,ఎమ్మెల్యేను అడ్డుకోలేదని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం ఏర్పడిన యేడాదిలోనే రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 కే వంట గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్,రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు



గ్రామాలలో సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,త్రాగునీటి సమస్య,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వసతులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, వీటితోపాటు పలు రకాల అభివృద్ధి పనులు ప్రభుత్వం చేస్తుంటే ప్రతిపక్ష పార్టీల నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం వారికి తగదని ఆయన అన్నారు.రాబోయే నాలుగు సంవత్సరాలలో కల్వకుర్తి నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజక వర్గంగా ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు తీర్చిదిద్దుతారని ఆయన వివరించారు.అభివృద్ధి పనులకు ప్రతిపక్ష పార్టీల నాయకులు అడ్డు తగలకుండా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కొందూర్గు మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 13 షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గ్రామపంచాయతీ మరియు అంగన్వాడి భవనాలతో పాటు గ్రామాల ముఖ్య కూడళ్ల లో మరియు ముఖ్యంగా దళితవాడలలో సీసీ రోడ్లు కల్వర్టులు బీటీ రోడ్డు ప్రారంభించడం జరిగింది. రేగడి చిలకమర్రి ముట్పూర్,ఉత్తరస్పల్లి గంగన్నగూడ, కొందుర్గు,చిన్న ఎల్కిచర్ల గ్రామాలలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం వలన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వాగ్దానం చేసిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తామని గ్రామాలలో అభివృద్ధితోపాటు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలను ప్రారంభించామని మిగతా వాటిని కూడా దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు.. రేగడి చిలకమర్రి నుండి రామ చంద్రపురం వరకు బిటి రోడ్డు ను కూడా తొందరలో మరమ్మత్తుల పనులు మొదలు పెడతామని అలాగే మధ్యలో కల్వర్టులకు సంబంధించి సుమారు మూడు కోట్ల వరకు ప్రతిపాదనలు పంపామని టేకులపల్లి బ్రిడ్జి, లాలాపేట బ్రిడ్జి కొందుర్గు ఉమ్మెంతాల రోడ్డు ముఖ్యమైన రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొందూరు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి దామోదర్ రెడ్డి పురుషోత్తం రెడ్డి జితేందర్ రెడ్డి ఎండి ఫాయుమ్ కేకే కృష్ణ అక్రమ్ భీమారం



మానయ్య బోరుగ యాదయ్య బోరుగ నరేందర్ కాడిగళ్ళ మహేందర్ జిల్లెల్ల ప్రసాద్ శివరాజు చేవెళ్ల కృష్ణయ్య జీభి కృష్ణ దుర్గని శ్రీను తదితరులు వారు పాల్గొన్నారు..

# మైనారిటీ సోదరుల షాబ్ ఏ భారత్ పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తాం : కార్పొరేటర్ బన్నాల





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 13 (నిజం చెబుతాం)చిల్కానగర్ డివిజన్లోని మైనారిటీ ఖబరస్థాన్ లో కబరస్థాన్ కమిటీ అధ్యక్షులు అబ్బో భాయ్ వారి కమిటీ సభ్యులు ఎండీ హనీఫ్ (బిల్డర్),ఎండీ మొహమ్మద్, ఎండీ మహమూద్, ఎండీ పెద్ద కాసిం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ను షాబ్ ఏ భారత్ పండుగకు కబ్రిస్తాన్ లో గడ్డి పిచ్చి మొక్కలతో నిండిపోయిందని కబ్రిస్తాన్ని జిహెచ్ఎంసి సిబ్బందితో క్లీన్ చేయించాల్సిందిగా, అదేవిధంగా ఎలక్ట్రికల్ లైట్స్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగిందికార్పొరేటర్ గీతా ప్రవీణ్ వెంటనే స్పందిస్తూ జిహెచ్ఎంసి శానిటేషన్ సూపర్వైజర్ జగన్ , మరియు ఎలక్ట్రికల్ డి ఈ రవీందర్ తో మాట్లాడి కబరస్థాన్లో శానిటేషన్ గ్యాంగ్ వర్క్ ఏర్పాటు చేసి కబరస్థాన్ని క్లీన్ చేయాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది , అదేవిధంగా కబ్రిస్తాన్లో అన్ని మూలల ఎలక్ట్రికల్ లైట్స్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ షాబ్ ఏ భారత్ పండుగకు ముస్లిం మైనారిటీ సోదరులు నమాజ్ తో పాటు వారి పెద్దలకు కబర్ల వద్ద పూలతో చాదర్లు ఏర్పాటు చేస్తారని, రాత్రి అంతా జాగారం చేస్తారని తెలిపారు ,సానిటేషన్ సిబ్బంది మరియు జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ సిబ్బంది కబ్రిస్తాన్లో కావలసిన అన్ని ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించడం జరిగింది , అనంతరం వారు స్వయంగా కబ్రిస్తాన్లో పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకుండా జగన్,ఎండీ షఫీ, ఎండీ గౌస్ శానిటేషన్ సూపర్వైజర్ జగన్, ఎస్ ఎఫ్ ఏ లు ప్రఖ్యాత్, శ్రీరామ్ శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.

# రాందేవ్ గూడాలో కూల్చివేతలు...




గండిపేట్ ఫిబ్రవరి 13 (నిజం చెపుతాం): రాందేవ్ గూడాలో రోడ్డు ఫుట్ పాత్ పై అక్రమ నిర్మాణాలు చేపట్టిన నిర్మాణాలను కార్వాన్ సర్కిల్-13 జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారుల ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. టౌన్ ప్లానింగ్ ఏసీపి కృష్ణమోహన్, సెక్షన్ అధికారి ప్రకాష్ పోలీసుల సహాయంతో ఈ కూల్చివేతలను చేపట్టారు.

# మరమ్మత్తు పనులను చేపట్టిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 13 ( నిజం చెబుతాం)మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ మెయిన్ రోడ్డులో మంచినీరు సరఫరా రిజర్వాయర్ మెయిన్ పైప్ లైన్ లీకేజీ కావడంతో వెంటనే అధికారులతో కలిసి సందర్శించి దగ్గరుండి మరమ్మత్తు పనులను చేపట్టిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ చీఫ్ జనరల్ మేనేజర్ నాగేందర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ సతీష్, ఏఈ వేణుగోపాల్ నాయకులు పి.ప్రభాకర్ రెడ్డి, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

## నేటి దూడలే రేపటి పాడి పశువులు





సంగా రెడ్డి. నారాయణ ఖేడ్ ప్రతినిధి ఏ తుక్కా రెడ్డి.ఫిబ్రవరి 13 (నిజం చెపుతాం ) నేటి ఆడదూడలే రేపటి పాడి పశు వులు అని వాటి పోషణ సంరక్షణ చాలా ముఖ్యం అని కంగ్టి మండల పశు వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ ముస్తాక్ అన్నారు.గురువారం నాడు జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పశు సంవర్ధక శాఖ సహకారంతో మండల పరిధిలో ని జమిగి గ్రామం లో నిర్వహించిన ఉచిత పశు వైద్యశిభిరం లో అయన పాల్గొని పశువులకు గర్భస్త పరీక్షలు. సాధారణ చేకిత్సలు చేశారు. అవసరం అయిన వాటికి తగిన మందులు అందజేశారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఈ రోజుఉన్న దూడలే రేపటి పాడి పశువులు అని వాటి పోషణ.సంరక్షణ పట్ల తగు జాగ్రత్త లు తీసుకోవాలని. మరియు గోపాల మిత్రసేవలు వినియోగించుకొని మేలు జాతి పశుసంపద పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్ వైజర్ తుక్కారెడ్డి. గోపాలమిత్రలు. అలీమ్. రాజేందర్ రావ్.మోహిన్. మోహన్. పాడి రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో అర్థశాస్త్ర సదస్సు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 13 (నిజం చెబుతాం )ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సంతులిత అభివృద్ధి పై సదస్సు జరిగింది. ఆర్థిక శాస్త్ర సహాఆచార్యులు డా.ఎన్ రాజశ్రీ సమన్వయంలో ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షతన




కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఆర్థిక సామాజిక శాస్త్రాల అధ్యయన కేంద్రం నుండి ఆచార్య ఎస్. ఇంద్రకాంత్ విచ్చేసి సంతులిత – అసంతులిత అభివృద్ధి : సంఘర్షణలు – సయోధ్యలులి అనే అంశం విస్తృత ఉపన్యాసం చేశారు. ముఖ్య అతిథి ఆచార్య ఎస్ ఇంద్రకాంత్ మాట్లాడుతూ.. అన్ని రంగాలలో స్థిరమైన వృద్ధి రేటు, సుస్థిర, సమ్మిళిత వృద్ధి, ఆర్థిక స్థితిస్థాపకతను సాధించి తగిన జీవనోపాధిని కల్పించి, మెరుగైన వనరుల కేటాయింపు చేయగలిగితే సంతులిత అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, కె.గీత, పి.విజయ్ కుమార్, జె.విశ్వనాథ్ కుమార్ , పి.వెంకటేశ్వర్లు, పి.ధనలక్ష్మి, జి.శ్రీదేవి, మమత , భాగ్యలత తదితరులు పాల్గొన్నారు.

## చిత్తశుద్ధి చూపాలి..

ఏజెన్సీకి రక్షణ కవచమైన 1/70 చట్ట పరిరక్షణ కోసం ఆదివాసీ ప్రజానీకం ఉద్యమించిన తీరు శ్లాఘనీయం. ఆదివాసీ అఖిలపక్ష రాజకీయ, ప్రజాసంఘాలు రెండురోజుల మన్యం బంద్‌కు పిలుపునిస్తే ఉద్యమ తీవ్రతతో 24 గంటలు గడవకముందే ముఖ్యమంత్రి స్పందించి ఆ చట్టాన్ని కొనసాగిస్తామంటూ హామీ ఇవ్వాల్సి వచ్చింది. దీంతో రెండవరోజు బంద్‌ను విరమిస్తున్నట్లు ఆందోళనకారులు ప్రకటించారు. ఇంతటి పోరాటపటిమ చూపిన ప్రజానీకానికి, వారిని నడిపించిన వివిధ ప్రజాసంఘాలకు, పక్షాలకు అభినందనలు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకోసం భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని గిరిజన ప్రజానీకం కొనసాగించాల్సి వుంటుంది. మన్యం బంద్‌కు పార్టీ అభిమానాలకు అతీతంగా గిరిజనం కదిలారు. విద్యార్థులు, యువత రోడ్లమీదకు వచ్చారు. సామాన్య ప్రజానీకం కూడా ఎక్కడికక్కడ బంద్‌లో భాగస్వామ్యమైంది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు, హోటళ్లు, దుకాణాలను స్వచ్ఛందంగా మూసి వేశారు. వాహనాలు నిలిచిపోయాయి. నిరసనలు, బైఠాయింపులతో ఏజెన్సీ ప్రాంతం మారుమ్రోగింది. తమ మనుగడకు మూలమైన వివిధ ఏజెన్సీ చట్టాల అమలు, పరిరక్షణ విషయంలో గిరిజన ప్రజానీకంలో నెలకొన్న ఆందోళనే బంద్ పిలుపునకు ఈ స్థాయిలో స్పందన రావడానికి కారణం. ఈ వాస్తవాన్ని విస్మరించి ఎవరో తప్పుడు ప్రచారం చేసి, అపోహలు సృష్టిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎక్స్‌లో చేసిన పోస్టులో పేర్కొనడం విడ్డూరంగా ఉంది. కొద్ది రోజుల క్రితం కార్పొరేట్లకు ఏజెన్సీని అప్పచెప్పడానికి వీలుగా 1/70 చట్టాన్ని సవరించాలంటూ రాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు గిరిజనులు ఆగ్రహంతో రోడ్డెక్కడానికి తక్షణ కారణం. స్పీకర్ వ్యాఖ్యలపై చర్చలు, నిరసనలు జరుగుతున్న సమయంలో కిమ్మనకుండా ఊరుకోవడం, బంద్ పిలుపు తరువాత కూడా అణచివేత చర్యలకు, ముందస్తు అరెస్ట్‌లకు దిగడం పట్ల సర్కారు ఆత్మశోధన చేసుకోవాలి.నిజానికి దేశ వ్యాప్తంగా అటవీ ప్రాంతాలపై కార్పొరేట్ల కన్ను ఇప్పటిది కాదు. మైనింగ్ కోసమో, టూరిజం పేరుతోనో పచ్చటి అడవులను కబళించడానికి ఎప్పటినుండో ఆ శక్తులు పావులు కదుపుతున్నాయి. వామపక్షాల చొరవతో రూపొందిన అటవీ హక్కుల చట్టంతో పాటు ఏజెన్సీ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ యాక్టు.

# జనగాం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు..




**130 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోందని, అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను సరిగ్గా అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కవిత పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం అబద్దాలతో కాలం గడుపుతున్నారని, ప్రజలకు నేరుగా సహాయం అందించకుండా, సచివాలయంలో ఏసీ గదుల్లో కూర్చొని లబ్ధిదారుల జాబితాలను తయారు చేస్తున్నారని విమర్శించారు.**

**- కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తున్న వారికి సమాధానం చెప్పలేక అక్రమ కేసులు పెట్టీ జైలులో నిర్బంధిస్తుంది**

**- .ఇక్కడ కూడా కడియం శ్రీహరి అక్రమ కేసుల ద్వారా నియోజకవర్గ కోఆర్డినేటర్ మనోజ్ రెడ్డి గారిని 15 రోజుల జైలులో నిర్బంధించారు,సోషల్ మీడియా వారియర్స్ ఎవరు భయపడాల్సిన అవసరం లేదు,మేము మన బీ అర్ ఎస్ పార్టీ ఎప్పుడూ మీకు అండగా ఉంటుంది.....**

**- కడియం శ్రీహరి మన బీ అర్ ఎస్ పార్టీ జెండా పై గెలిచి తన స్వార్థం కోసం పార్టీ మారారు....**

**- న్యాయస్థానంపై మాకు సంపూర్ణ నమ్మకం ఉంది రాబోవు కాలంలో కచ్చితంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు వస్తాయి, మరొక్కసారి కచ్చితంగా ఇక్కడ**

**గులాబీ జెండా ఎగురుతుంది**

**- మన డాక్టర్ రాజన్న గారు తిరిగి మళ్లీ ఎమ్మెల్యే అవుతారు**

**రాజన్న తిరిగి మళ్లీ ఎమ్మెల్యే అవుతారు ఎమ్మెల్సీ కవిత**

జనగాం జిల్లా ఫిబ్రవరి 13 (నిజం చెప్తా %శీ): %ప్రతి పక్షంగా మన బీ అర్ ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు అందరు ఇలానే ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉండండి,రాబోవు కాలంలో మనమే మళ్ళీ అధికారంలోకి వస్తాము అని ధీమా వ్యక్తం చేశారు.జనగాం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు.130 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోందని, అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను సరిగ్గా అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కవిత పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం అబద్దాలతో కాలం గడుపుతున్నారని, ప్రజలకు నేరుగా సహాయం అందించకుండా, సచివాలయంలో ఏసీ గదుల్లో కూర్చొని లబ్ధిదారుల జాబితాలను తయారు చేస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తున్న వారికి సమాధానం చెప్పలేక అక్రమ కేసులు పెట్టీ జైలులో నిర్బంధిస్తుంది.....ఇక్కడ కూడా కడియం శ్రీహరి అక్రమ కేసుల ద్వారా నియోజకవర్గ కొఆర్డినేటర్ మనోజ్ రెడ్డి గారిని 15 రోజుల జైలులో నిర్బంధించారు,సోషల్ మీడియా వారియర్స్ ఎవరు భయపడాల్సిన అవసరం లేదు,మేము మన బీ అర్ ఎస్ పార్టీ ఎప్పుడూ మీకు అండగా ఉంటుంది.కడియం శ్రీహరి మన బీ అర్ ఎస్ పార్టీ జెండా పై గెలిచి తన స్వార్థం కోసం పార్టీ మారారు.... న్యాయస్థానంపై మాకు సంపూర్ణ నమ్మకం ఉంది లిరాబోవు కాలంలో కచ్చితంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు వస్తాయి, మరొక్కసారి కచ్చితంగా ఇక్కడ గులాబీ జెండా బిజనగాం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 130 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోందని, అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను సరిగ్గా అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కవిత పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం అబద్దాలతో కాలం గడుపుతున్నారని, ప్రజలకు నేరుగా సహాయం అందించకుండా, సచివాలయంలో ఏసీ గదుల్లో కూర్చొని లబ్ధిదారుల జాబితాలను తయారు చేస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తున్న వారికి సమాధానం చెప్పలేక అక్రమ కేసులు పెట్టీ జైలులో నిర్బంధిస్తుంది.ఇక్కడ కూడా కడియం శ్రీహరి అక్రమ కేసుల ద్వారా నియోజకవర్గ కొఆర్డినేటర్ మనోజ్ రెడ్డి గారిని 15 రోజుల జైలులో నిర్బంధించారు,సోషల్ మీడియా వారియర్స్ ఎవరు భయపడాల్సిన అవసరం లేదు,మేము మన బీ అర్ ఎస్ పార్టీ ఎప్పుడూ మీకు అండగా ఉంటుంది.కడియం శ్రీహరి మన బీ అర్ ఎస్ పార్టీ జెండా పై గెలిచి తన స్వార్థం కోసం పార్టీ మారారు.... న్యాయస్థానంపై మాకు సంపూర్ణ నమ్మకం ఉంది రాబోవు కాలంలో కచ్చితంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు వస్తాయి, మరొక్కసారి కచ్చితంగా ఇక్కడ గులాబీ జెండా ఎగురుతుంది మన డాక్టర్ రాజన్న గారు తిరిగి మళ్లీ ఎమ్మెల్యే అవుతారు.ప్రతి పక్షంగా మన బీ అర్ ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు అందరు ఇలానే ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉండండి,రాబోవు కాలంలో మనమే మళ్ళీ అధికారంలోకి వస్తాము అని ధీమా వ్యక్తం చేశారు.ప్రతి పక్షంగా మన బీ అర్ ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు అందరు ఇలానే ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉండండి,రాబోవు కాలంలో మనమే మళ్ళీ అధికారంలోకి వస్తాము అని ధీమా వ్యక్తం చేశారు.

# మద్దతు ధరలకు చట్టబద్ధత-కేంద్రం వైఖరి...

బడ్జెట్ ప్రవేశ పెట్టబోయే ముందు కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా వివిధ తరగతుల ప్రతినిధులతో చర్చలు జరపటం ఒక తంతుగా జరుగుతున్నది. అన్ని రోడ్లూ రోమ్‌కే అన్నట్లుగా ఏ పాలక వర్గ పార్టీ చరిత్ర చూసినా గర్వకారణం ఏమీ లేదు. సంపదలలో పెద్ద పీట కార్పొరేట్ శక్తులకే వేస్తున్న కారణంగానే అసమానతలు ఏటేటా పెరుగుతున్నాయి. తంతుగా అయినా బడ్జెట్ చర్చకు రైతు సంఘాలను కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించలేదు.కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత, ఇతర అంశాల గురించి పరిశీలించేందుకు 2022 జులైలో కేంద్రం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఇంతవరకు అది ఏం చేసిందో ఎవరికీ తెలియదు. వారు నివేదిక సమర్పించరు. ప్రభుత్వమూ అడగదు. అంతా ఒక నాటకంగా మారింది. ఈ లోగా 2021లో క్షమాపణలు చెప్పి మరీ వెనక్కు తీసుకున్న మూడు సాగు చట్టాలను మరో రూపంలో ముందుకు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతోంది. దేశంలో భూ కమతాలు పద్నాలుగు కోట్లకు పైగా ఉన్నాయి. వాటిలో 88 శాతం రెండున్నర ఎకరాల లోపు కలిగిన రైతులే ఉన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కావటం లేదంటూ వారందరినీ కార్పొరేట్లకు అప్పగించేందుకు తన బాధ్యతను వదిలించుకొనేందుకు కేంద్రం చూస్తున్నది. ఒకసారి అది జరిగితే రాష్ట్రాలు కూడా అదేబాట పడతాయి. పరిశ్రమలు, వాణిజ్యాలకు అనేక రక్షణలు, రాయితీలు ఉన్నాయి. వాటి మాదిరిగానే తమకూ కల్పించాలని రైతులు కోరటం గొంతెమ్మ కోర్కె కాదు. కనీస మద్దతు ధరను ఒక్క హక్కుగా చట్టబద్ధం చేయాలని కోరుతున్నారు.పారిశ్రామిక ఉత్పత్తులకు, ఎగుమతులకు, దిగుమతులకూ రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం రైతులను ఎందుకు విస్మరిస్తున్నది? పోనీ వ్యవసాయం ఉపాధి కల్పించటం లేదా? పరిశ్రమలు, సేవారంగాల కంటే ఎక్కువ 44 శాతం మందికి కల్పిస్తున్నది. సంఘటితంగా పోరాడే స్థితిలో వారు లేకపోవటం తప్ప మరొకటి కనిపించటం లేదు. మనకు అవసరమైన వంట నూనెల్లో 60 శాతం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. దానికి ఎన్నో రాయితీలు ఇస్తున్నది ప్రభుత్వం. కానీ ఇక్కడ నూనె గింజలు పండించేవారికి ధరల గురించి ఒక హామీ ఇవ్వటానికి ముందుకు రావటం లేదు. మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాలకు వదలివేస్తున్నది. గతేడాది సోయా, ఆవ రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువే పొందారు. మరోవైపున బియ్యం, గోధుమలు, ఉల్లి, పంచదార వంటి వాటి ఎగుమతుల మీద నిషేధం పెట్టి మార్కెట్లో రైతులకు అన్యాయం చేశారు. వినియోగదారులకు మేలు చేయటం అంటే రైతుల నోట్లో మట్టి కొట్టటం కాదు కదా! ప్రభుత్వం నిర్ణయించిన మొత్తం కంటే తక్కువకు రైతుల నుంచి చెరకును మిల్లులు కొనుగోలు చేయకూడదు (అది గిట్టుబాటు కావటం లేదు). అదే మాదిరి ఇతర పంటలకు ప్రభుత్వం ఎందుకు హామీ ఇవ్వటానికి నిరాకరిస్తున్నది? కనీస వేతన చట్టాన్ని అమలు జరపకపోతే కార్మికులు కోర్టులకు ఎక్కే హక్కు ఉంది, కానీ రైతులకు కనీస మద్దతు ధరలకు అలాంటి అవకాశం లేదు. దాదాపు పదిహేను కోట్ల మంది రైతులు ఉండగా వారిలో తొమ్మిది కోట్ల మందికి ఏటా ఆరు వేల రూపాయలు ఇచ్చి అదే మహాభాగ్యం అని చెబుతున్నది. తప్పుల తడకలతో కూడిన గణాంకాలు (వివిధ సూచికలను ప్రకటించినపుడు ప్రభుత్వమే అలా చెబుతున్నది. ఉదా : దేశ ఆకలి సూచిక) వెల్లడించినదాని ప్రకారం 2004-05లో వ్యవసాయ వాణిజ్య సూచిక 87.72గా ఉన్నది. 2010-11 నాటికి 102.95కు పెరిగింది. దాని ప్రకారం పెట్టుబడుల కంటే పంటల అమ్మకం ద్వారా ఎక్కువ పొందారని భాష్యం చెప్పారు. అదే 2022-23లో ఆ సూచిక 97.21కి పడిపోయింది. అంటే రైతులు పొందుతున్నది తగ్గిపోయింది. అందుకే రైతుల కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కోరుతున్నారు.రద్దు చేసిన మూడు సాగు చట్టాలను మూడు సంవత్సరాల తరువాత కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన మరో రూపంలో ముందుకు తీసుకురావటం ఆందోళన కలిగించే అంశం. నేషనల్ అగ్రికల్చర్ మార్కెటింగ్ పాలసీ (నాంప్)ని 2024 నవంబరు 25న కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీనికి వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఆధ్వర్యాన డిసెంబరు 23న దేశమంతటా నిరసన తెలిపారు. అనేక మంది నిపుణులు విమర్శించారు. దాని మీద అభిప్రాయాలు తెలిపేందుకు కేవలం పదిహేను రోజులు మాత్రమే కేంద్రం గడువు ఇచ్చింది. ఇప్పుడున్న మార్కెటింగ్ వ్యవస్థలో ఎలాంటి లోపాలు లేవని కాదు, దాన్ని సంస్కరించకూడదని ఎవరూ చెప్పటం లేదు. అయితే ఆ పేరుతో ఇప్పుడున్నదాని కంటే ప్రమాదకరమైన ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి సంస్థలు సూచించిన పద్ధతిలో సమూల మార్పులు ప్రతిపాదించటం ఆందోళనకరం. దాని ప్రకారం దేశమంతటిని అనుసంధానించే ఒకే మార్కెట్‌ను ఏర్పాటు చేస్తారు. ఇదంతా చిన్న రైతులు, చిన్న వ్యాపారుల ప్రయోజనాల కంటే కార్పొరేట్లకే ప్రాధాన్యత ఇచ్చే వ్యవహారం. రైతులు ముడి సరకును సరఫరా చేసేవారిగా మాత్రమే ఉంటారు. వాటి నుంచి ఉత్పత్తులు తయారు చేయటం, వాణిజ్యం, ఎగుమతి అంతా కార్పొరేట్లదే. ఈ క్రమంలో తేలే మిగులులో రైతుల వాటా గురించి ఎక్కడా స్పష్టత లేదు. అంతే కాదు కనీస మద్దతు ధరలకు ఎలాంటి హామీ ప్రస్తావన కూడా లేదు. అలాంటి ఉద్దేశ్యం ఉంటే ఈ పాటికి కేంద్ర ప్రభుత్వం దాని గురించి ఒక స్పష్టత ఇచ్చి ఉండేది. రైతాంగానికి గరిష్ట ప్రయోజనం, డిజిటల్, పారదర్శకత, జాతీయ మార్కెట్ సమాచారం వంటి పదజాలం ఎంతగా వల్లించినా వాటిని వినియోగించుకొనే అవకాశం ఎంత మంది రైతులకు ఉంటుందన్నది ప్రశ్న. ఇప్పుడు అనేక నియంత్రణలు ఉన్నా వాటిని ఖాతరు చేయకపోవటం, దొడ్డిదారిన ఉల్లంఘిస్తున్న కంపెనీలపై అసలు ఎలాంటి నియంత్రణలు ఉండకూడదని ఈ ప్రతిపాదనల్లో ఉన్నది. వ్యవసాయం ఉమ్మడి జాబితాలో ఉన్నప్పటికీ ఈ విధానంతో రాష్ట్రాల హక్కులు, నియంత్రణలకు నీళ్లు వదులుకోవాల్సిందే. అమల్లోకి వచ్చిన తరువాత గానీ ఇతర మంచి చెడ్డలు వెల్లడి కావు.ఫిబ్రవరి 14వ తేదీన కేంద్ర, పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం, రైతు సంఘాల ప్రతినిధుల మధ్య జరిగే చర్చల ఎజెండా ఏమిటో తెలియదు. ఎవరెవరు పాల్గొనేదీ ఇంకా స్పష్టం కాలేదు. ఒకటి మాత్రం స్పష్టం, ఇది ఒక రోజులో తేలే వ్యవహారం కాదు. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని 2012 లోనే సిఎంగా ఉండగా నరేంద్ర మోడీ కమిటీ నాటి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దీని గురించి తాజా పార్లమెంటరీ కమిటీ కూడా సిఫార్సు చేసినా మోడీ మొరాయిస్తున్నారు. పార్లమెంటరీ కమిటీ సిఫార్సును అమలు చేయాలంటూ కేంద్రానికి సూచించాలని రైతు సంఘాల నేతలు సుప్రీం కోర్టును కోరారు. వ్యవసాయ గ్రాంట్లపై ఏర్పాటైన కమిటీ 2024-25 నివేదికను గతేడాది డిసెంబరు 20న పార్లమెంటుకు సమర్పించింది. దీన్ని కేంద్రం ఆమోదిస్తే అమలుకు ఉపక్రమించాలి. తిరస్కరిస్తే కారణాన్ని చెప్పాల్సి ఉంటుంది. పార్లమెంటరీ కమిటీ చేసిన సిఫార్సు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం ఏడాదికి ఇస్తున్న కిసాన్ సమ్మాన్ యోజన మొత్తం రూ. ఆరు వేలను పన్నెండు వేలకు పెంచాలి (దాన్ని చూసి కొంత మంది అమలు జరగనున్నట్లు ప్రచారం చేశారు). ఈ ప్రోత్సాహకాన్ని కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు కూడా ఇవ్వాలి. కనీస మద్దతు ధరల చట్టబద్ధతకు ఒక రోడ్ మ్యాప్‌ను సాధ్యమైనంత త్వరలో ప్రకటించాలి. వ్యవసాయ కార్మికులకు కనీస జీవన వేతనాల నిమిత్తం జాతీయ కమిషన్ ఏర్పాటు. రైతులు, వ్యవసాయ కార్మికులకు రుణాల రద్దు పథకాన్ని ప్రవేశ పెట్టాలి. వ్యవసాయ శాఖ పేరులో వ్యవసాయ కార్మికుల పేరును కూడా చేర్చాలి.కనీస మద్దతు ధరలకు అనుకూల వాదనల సారం ఇలా ఉంది. రైతులకు ధరల మీద ఒక చట్టబద్ధత ఉంటుంది. మార్కెట్ వడిదుడుకుల నుంచి రక్షణ ఉంటుంది. మధ్యవర్తుల దోపిడీ నిరోధంగా ఉంటుంది. ఉత్పత్తి ఖర్చులను భరించేందుకు, ఆర్థిక పరమైన భద్రతను మెరుగు పరచుకొనేందుకు, స్థిరమైన రాబడికి వీలు కలిగిస్తుంది. వ్యవసాయ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహిస్తుంది. ఉత్పాదకత, సామర్థ్యాలను పెంచుతుంది. ఆహార భద్రత, కొరతలను తీరుస్తుంది. దారిద్ర్య తగ్గింపుకు తోడ్పడుతుంది. రైతాంగ జీవనాన్ని మెరుగు పరుస్తుంది. మార్కెట్ వడిదుడుకులను తగ్గిస్తుంది.